నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నిజామాబాద్-కామారెడ్డి
1
ఆదివారం | అక్టోబర్ 06 2024 | www.navatelangana.com

సర్వేలో ఏ ఒక్క కుటుంబం మిస్ కావొద్దు

- బాన్సువాడ సబ్ కలెక్టర్ డాక్టర్ కిరణ్మయి



నవతెలంగాణ-బాన్సువాడ (నసురుల్లాబాద్)

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ఫ్యామిలీ డిజిటల్ సర్వేలో ఒక్క కుటుంబం కూడా మిస్ కావొద్దని బాన్సువాడ సబ్ కలెక్టర్ డాక్టర్ కిరణ్మయి ఆదేశించారు. శనివారం బాన్సువాడ మండలంలోని నాగారం గ్రామంలో ఫ్యామిలీ డిజిటల్ సర్వే కార్యక్రమాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. సర్వే విధానాన్ని ఆమె స్వయంగా పరిశీలించారు. సర్వే ఎలా చేస్తున్నారు? కుటుంబ సభ్యుల వివరాలు ఎలా నమోదు చేస్తున్నారు?, జాబితా ఎలా సిద్ధం చేస్తున్నారని సిబ్బందిని ప్రశ్నించి వివరాలు తెలుసుకున్నారు. గ్రామంలో 168 కుటుంబాలు ఉండగా ఇప్పటివరకు 167 కుటుంబ సభ్యుల సర్వే చేసినట్టు బాన్సువాడ ఎంపీడీవో బషీరుద్దీన్ తెలిపారు. వీరి వెంట ఎంపీఓ సత్యనారాయణ సర్వే సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే, పోలీస్ అధికారులపై
అట్రాసిటీ కేసులు నమోదు చేయాలి

కబ్జాదారులకు కొమ్ము కాస్తున్నారని బాధితుల ఆరోపణ

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ

కబ్జాదారులకు కొమ్ముకాస్తున్న ఆర్మూర్ ఎమ్మెల్యే, డిచ్‌పల్లి సిఐ, జక్రాన్ పల్లి ఎస్సై లపై అట్రాసిట్ కేసు నమోదు చేయాలని బాధితులు డిమాండ్ చేశారు. నిజామాబాద్ జిల్లా జక్రాన్‌పల్లి మండలం మునిపెల్లి గ్రామంలో దళితుల భూములను దౌర్జన్యంగా కబ్జా చేస్తున్న వారికి ఎమ్మెల్యే పోలీసులు అండగా నిలిచారని విమర్శించారు. ఈ మేరకు నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని పాత కలెక్టరేట్ వద్ద ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో బాధితుడు రావట్ల నచ్చన్న మాట్లాడారు. కబ్జాలు చేస్తూ, దౌర్జన్యానికి పాల్పడుతున్న 12 మంది పైన చర్యలు తీసుకోవాలని గ్రామానికి చెందిన సుమారుగా 50 మంది దళితులు డిమాండ్ చేశారు. మాదిగ కులానికి చెందిన తనకు ఒక ఎకరం భూమి ఉన్నదని, కానీ ఆ భూమిని గ్రామానికి చెందిన కొందరుకబ్జా చేస్తూ అందులో శివలింగం ప్రతిష్టాపన చేసుకున్నారని, అడిగితే దౌర్జన్యానికి దిగుతున్నారని తెలిపారు.

వైద్య సేవలు అందుతున్నాయా..?

- పలు ఆస్పత్రులను సందర్శించిన తెలంగాణ వైద్య విధాన పరిషత్ కమిషనర్ అజయ్‌కుమార్

నవతెలంగాణ-కంఠేశ్వర్

వైద్య సేవలు సరిగ్గా అందుతున్నాయా అంటూ తెలంగాణ వైద్య విధాన పరిషత్ కమిషనర్ అజయ్‌కుమార్ పలువురు రోగులను ఆరా తీశారు. జిల్లాలో పలు ఆస్పత్రులను శనివారం ఆకస్మికంగా సందర్శించారు. తొలుత జీజీహెచ్ ఆస్పత్రిని సందర్శించి రోగులకు అందించే ఆరోగ్య సదుపాయాలను పరిశీలించారు. ముఖ్యంగా సీజనల్ జ్వరాల మీద ప్రత్యేక దష్టితో ఫీవర్ వార్డు, ఇతర వార్డులను పరిశీలించారు. రోగులతో మాట్లాడి వైద్య సేవలు ఎలా అందుతున్నాయో అడిగి తెలుసుకున్నారు. దానికి పేషెంట్లు స్పందిస్తూ ఈ ఆస్పత్రిలో తమకు మెరుగైన చికిత్సలను అందిస్తున్నారని అన్ని రకాల వసతులను కల్పిస్తున్నారని తెలిపారు. తర్వాత ఏర్పాటుచేసిన సమావేశంలో సూపరింటెండెంట్ డాక్టర్ ప్రతిమరాజ్ పవర్ పాయింట్ ద్వారా ఆసుపత్రికి అవసరమైన మౌలిక సదుపాయాలు ఇతర



జీజీహెచ్‌లో రోగులతో మాట్లాడుతున్న కమిషనర్

అంశాలను ఆయన దష్టికి తీసుకెళ్లారు. దానికి వారు సానుకూలంగా స్పందిస్తూ, ఈ సమాచారాన్ని మంత్రి దష్టికి తీసుకు వెళ్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో డిఎం అండ్ హెచ్ రాజశ్రీ, డిసిహెచ్ శ్రీనివాస్, సర్వేలియన్స్ అధికారి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

బాల్కొండ : మండల కేంద్రంలోని కిసాన్ నగర్ ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని శనివారం తెలంగాణ వైద్య విద్యన్ పరిషద్ కమిషనర్ డాక్టర్ అజయ్ కుమార్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. పిహెచ్‌సి పరిధిలో సీజనల్ వ్యాధుల ప్రభావం, గర్భిణీలకు అందిస్తున్న చికిత్సలపై పిహెచ్ సి మెడికల్ ఆఫీసర్ స్రవంతిని అడిగి తెలుసుకు న్నారు. ఆస్పత్రిలోని మందులు, ల్యాబ్, ఓపి రికార్డ్స్‌లను పరిశీలించారు. రికార్డులపై ఆయన సంతప్తి వ్యక్తం చేశారు. డిప్యూటీ డిఎంహెచ్ఓ డాక్టర్ రమేష్, డీఎస్ఓ డాక్టర్ నాగరాజు తదితరులు ఉన్నారు.

ఆర్మూర్ : సీజనల్ వ్యాధులపై వైద్యులు ప్రత్యేక శ్రద్ధ చూపాలని వైద్య విధాన పరిషత్ కమిషనర్ ఆఫ్ హైదరాబాద్ డాక్టర్ అజయ్ కుమార్ అన్నారు. పట్టణ ఏరియా ఆసుపత్రిని శనివారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎమర్జెన్సీ సర్వీస్, డెలివరీ కేసుల విషయంలో అప్రమత్తంగా ఉండాలని ,సిబ్బంది అందరూ సక్రమంగా పని చేయాలని, బయో మెట్రిక్ హాజరు తదితర వాటిపై ప్రభుత్వానికి నివేదిక సమర్పిస్తామని తెలిపారు. సీజనల్ వ్యాధులు, డెంగ్యూ కేసులు తదితర విషయాలను వైద్యులను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి సూపరిండెంట్ రవికుమార్, వైద్యులు, తదితరులు పాల్గొన్నారు.

హైడ్రా, మూసి ఓ మహాయజ్ఞం

- ఆది ఆపితే హైదరాబాద్ మరో వయనాడ్
- హైడ్రా జిల్లాలకు విస్తరిస్తాం
- రాష్ట్ర మంత్రి వర్గంలో నిజామాబాద్‌కు త్వరలో చోటు
- మీడియాతో చిట్‌చాట్‌లో టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్

నవతెలంగాణ-కంఠేశ్వర్

హైడ్రా మూసి ఓక మహా యజ్ఞంలా కొనసాగుతుందని అది ఆపే ప్రసక్తి ఉండదని హైడ్రా ఆపితే హైదరాబాద్ మరో వాయనాడ్ అవుతుందని హైడ్రాను తెలంగాణ రాష్ట్రంలోని అన్ని జిల్లాలకు విస్తరింప చేస్తామని పేద ప్రజలకు ఎలాంటి సమస్యలు తలెత్తకుండా ముందుకు కొనసాగుతుందని టిపిసిసి అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ తెలిపారు. ఈ మేరకు శనివారం నగరంలోని హైదరాబాద్ రోడ్‌లో గల ఓ హోటల్‌లో విలేకరులతో చిట్ చాట్ నిర్వహించారు.



మాట్లాడుతున్న మహేశ్‌కుమార్‌గౌడ్

వివరాలు మెయిన్‌లో..

ఆయువు తీసిన ఆన్‌లైన్ బెట్టింగ్

- అప్పల పాలు కావడంతో కుటుంబం బలవన్మరణం
- కొడుకుతో పాటు తల్లిదండ్రుల ఆత్మహత్య

నవతెలంగాణ-ఎడపల్లి

ఒక్కగానొక్క కొడుకు అని అపురూపంగా చూసుకున్నారు. చదువు అబ్బకున్నా.. పొలంతో పాటు కిరాణా షాప్‌ను నిర్వహించు కుంటూ అన్యోన్యంగా జీవిస్తున్న వారి కుటుంబాన్ని ఆన్‌లైన్ బెట్టింగ్ చిన్నాభిన్నం చేసింది. బెట్టింగ్‌లో లక్షలాది రూపాయలు అప్పులు పాలుకావడంతో వేధింపులు తట్టుకోలేక, వాటిని తీర్చేమార్గం లేక కొడుకుతో పాటు తల్లిదండ్రులు ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్న ఘటన నిజామాబాద్ జిల్లా ఎడపల్లి మండలం వడ్డేపల్లిలో తీవ్ర విషాదం నింపింది. వడ్డెపల్లి గ్రామానికి చెందిన రంగనేని సురేశ్(53), హేమలత(45) దంపతులకు హరీశ్(22) ఉరేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డారు.



మృతిచెందిన సురేశ్, హేమలత, హరీశ్



హరీశ్(ఫైల్)

వివరాలు మెయిన్‌లో..

క్రీడలను ప్రోత్సహించేందుకే సీఎం కప్

- క్రీడల పట్ల ఆసక్తి పెంచుకోవాలి
- టార్చ్‌రిలేకు ఇరు జిల్లాలో స్వాగతం పలికిన
- ఎమ్మెల్సీ మహేశ్‌కుమార్‌గౌడ్, కలెక్టర్‌లు

నవతెలంగాణ-నిజామాబాద్‌సిటీ/కామారెడ్డి

క్రీడాకారులు క్రీడల పట్ల ఆసక్తి పెంచుకోవాలని గ్రామ స్థాయి వరకు క్రీడలను విస్తరింప జేసి క్రీడాకారుల ప్రతిభను వెలికి తీసేందుకు రాష్ట్ర ప్రభుత్వం సీఎం కప్ పోటీలు నిర్వహిస్తున్నట్టు పీసీసీ చీఫ్, ఎమ్మెల్సీ బొమ్మ మహేశ్‌కుమార్‌గౌడ్ తెలిపారు. శనివారం నిజామాబాద్ జిల్లా కేంద్రానికి చేరుకున్న సీఎం కప్ టార్చ్‌రిలేకు ఆయన అధికారులు, పోలీసులు, యువకులతో కలిసి స్వాగతం పలికారు. కాగా అంతకుముందు కామారెడ్డి జిల్లా కేంద్రంలోని సిరిసిల్ల రోడ్డుకు చేరుకున్న సిఎం కప్ టార్చ్‌రిలేకు కామారెడ్డి కలెక్టర్ కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ స్వాగతం పలికారు.



జెండా ఊపి ర్యాలీ ప్రారంభిస్తున్న మహేశ్‌కుమార్‌గౌడ్

వివరాలు మెయిన్‌లో..

వైద్యాధికారులు సమయపాలన పాటించాలి

- జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్

నవతెలంగాణ-కామారెడ్డి

వైద్యాధికారులు సమయపాలన పాటించాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. శనివారం ప్రభుత్వ జనరల్ ఆస్పత్రిని కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆసుపత్రిలో డాక్టర్ల హాజరు రిజిస్టర్‌లను పరిశీలించారు. ఉదయం 9:45 నీ.ల వరకు పలువురు వైద్యులు ఆసుపత్రి విధులకు హాజరు కాకపోవడాన్ని కలెక్టర్ పరిశీలించారు. కలెక్టర్ వెంట అదనపు కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి, ఆర్డీఓ రంగనాథ్ రావు, తహసీల్దార్ జనార్ధన్ ఉన్నారు.

బతుకమ్మ పండుగొచ్చే..
ప్రభుత్వం కానుక మరిచే..?

- పంపిణీకి నోచని బతుకమ్మ చీరలు
- కార్యాలయంల్లో కుప్పలుగా పడి ఉన్న వైనం

నవతెలంగాణ-బాన్సువాడ (నసురుల్లాబాద్)

గతేడాది బీఆర్ఎస్ ప్రభుత్వం అట్టహాసంగా చేపట్టిన బతుకమ్మ చీరల పంపిణీకి అసెంబ్లీ ఎన్నికల కోడ్‌తో బ్రేక్ పడింది. ఆ సమయంలో పంపిణీ చేయవలసిన చీరలు ప్రభుత్వ కార్యాలయంలో మూలన పడి ఉండడం నూతనంగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వంలో ఆడపడుచులకు ప్రభుత్వ కానుకగా బతకమ్మ చీరల పంపిణీ ఎప్పుడు అంటూ ఆడపడుచులు ఎదురుచూస్తున్నారు. బాన్సువాడ డివిజన్ పరిధిలోని బీర్కూర్ మండలంలో 9080, నసురుల్లాబాద్ 10 వేలు, మండలంలో 23 వేల బతుకమ్మ లబ్దిదారులు ఉన్నారు. బతుకమ్మ పండుగ వచ్చినప్పటికీ ఇప్పటి వరకు బతుకమ్మ చీరలు పంపిణీ ఊసెత్తకపోవడంతో ఆడపడుచులు అసహనం వ్యక్తం చేస్తున్నారు.

రేవంత్‌రెడ్డి హయాంలో పథకం సాగేనా..

2017 నుంచి ఏటా 18 ఏళ్లు నిండిన పేద మహిళలందరికీ రాష్ట్ర ప్రభుత్వం చీరలు పంపిణీ చేసింది. కాగా గతేడాది గత బతుకమ్మ పండుగ నాటికి 2023 అసెంబ్లీ ఎన్నికల కోడ్ రావడంతో సగం మందికి చీరల పంపిణీ జరగలేదు. కార్యాలయాల్లోనే చీరలు కుప్పలుగా దర్శనమిస్తున్నాయి. బాన్సువాడ డివిజన్ పరిధిలో ఉన్న 11 మండలాల ఆడపడుచులకు ప్రభుత్వం చీరలు సరఫరా చేసిన వారిలో చాలా మందికి అందలేదు. చీరల పంపిణీలో డీఆర్డీఏ అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరించారాని, ఎన్నికల కోడ్ వస్తుందని తెలిసినా వేగంగా చీరల పంపిణీ చేయలేదు. పౌర సరఫరాల శాఖ, రేషన్ డీలర్లు, సెర్ప్, మెప్మా, రెవెన్యూ, పంచాయతీ, మున్సిపల్ శాఖ, మహిళా సంఘాల సహకారంతో పంపిణీ చేయాలని నిర్ణయించినా కార్యాచరణ లోపంతో చీరల పంపిణీ పూర్తి కాలేదు.



కార్యాలయంలో మూలుగుతున్న బతుకమ్మ చీరలు

2023 శాసన సభ ఎన్నికల కోడ్ రావడంతో గత పండుగకు బతుకమ్మ చీరల పంపిణీ నిలిచింది. నూతనంగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి హాయంలో బతుకమ్మ ప్రభుత్వ సారే పథకం కొనసాగేనా అంటున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం హయంలో బతుకమ్మ చీరలకు బదులుగా తెలంగాణ ఆడపడుచులకు బతుకమ్మ కానుకగా ప్రతి ఆడపరచుకు రూ.500 పంపిణీ చేయాలని నిర్ణయించింది. ఇప్పటికీ ఎలాంటి నిర్ణయం తీసుకోకపోగా బతుకమ్మ కానుక పంపిణీ జాప్యంపై మహిళలు అసహన వ్యక్తం చేస్తున్నారు.

కుప్పలుగా పడి ఉన్న బతుకమ్మ చీరలు..

ఎన్నికల కోడ్ అమల్లోకి రావడంతో బతుకమ్మ చీరల పంపిణీకి బ్రేక్ పడింది. చాలా మట్టుకు పంచాయతీ కార్యాలయాలు, రేషన్ షాపుల్లో బతుమ్మ చీరలను నిల్వ చేశారు. వచ్చిన వాటిల్లో సంగం పంపిణీ చేసినా మరో సగం చీరలు కుప్పలు తెప్పలుగా కార్యాలయాలు, రేషన్ డీలర్ల వద్ద దర్శనమిస్తున్నాయి. ఎలుకలు, ఇతర కీటకాలకు చీరల కుప్పలు ఆవాసాలుగా మారాయి. జిల్లాలో వంద శాతం బతుకమ్మ చీరలు పంపిణీ చేశామని డీఆర్‌డీఏ అధికారులు చెబుతుండడం గమనార్హం. మరి ఆఫీసుల్లో కుప్పలుగా పడి ఉన్న చీరలు ఎక్కడివో అధికారులే చెప్పాలి. గత కేసీఆర్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన చీరల పంపిణీ పథకాన్ని రేవంత్‌రెడ్డి కొనసాగిస్తారా? అనే అనుమానం కలుగుతోంది. మిగిలిన చీరలు ఏం చేస్తారనేది ప్రశ్నగా మారింది.

కొనుగోలు కేంద్రాల్లోనే మద్దతు ధర

- సోయా కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన ఎమ్మెల్యే తోటా లక్ష్మికాంతారావు
- ఆరు క్వింటాళ్ల నిబంధన సడలింపు కోసం మంత్రిని కలుస్తా



సోయా కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించి తూకం వేస్తున్న ఎమ్మెల్యే

నవతెలంగాణ-మద్నూర్

ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లోనే తమ పంటలను వవిక్రయించుకొని రైతులు లబ్దిపొందాలని జుక్కల్ ఎమ్మెల్యే తోటా లక్ష్మి కాంతారావు అన్నారు. శనివారం సోయా పంట మద్దతు ధర కొనుగోలు కేంద్రాన్ని సింగిల్ విండో ఆధ్వర్యంలో మద్నూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ ఆవరణంలో ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ఇది కాంగ్రెస్ ప్రభుత్వం, ప్రజా ప్రభుత్వం, రైతు ప్రభుత్వమని తెలిపారు. రైతుల కోసం పనిచేసే ప్రభుత్వమని గుర్తు చేశారు. సోయా పంటకు మద్దతు ధర క్వింటాలుకు రూ.4892 పండించిన సోయా పంట రైతులు దళారులకు అమ్ముకొని నష్టపోకుండా మద్దతు ధర కేంద్రంలోని అమ్ముకోవాలన్నారు. కొనుగోలు కేంద్రంలో ఎకరానికి ఆరు గంటలు మాత్రమే కొనుగోలు చేసే నిబంధన సడలింపు కోసం సంబంధిత శాఖ మంత్రిని కలుస్తానని ఎమ్మెల్యే తెలిపారు. వ్యవసాయ అభివృద్ధికి వ్యవసాయ రైతులు పండించిన పంటకి రైతన్నకి అన్ని విధాలుగా ఆదుకోవడానికి కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ప్రత్యేకంగా కృషి చేస్తుందన్నారు. కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ శ్రీనివాస్, పటేల్ సింగిల్ విండో కార్యదర్శి జే.బాబురావు, మార్కెట్ కమిటీ కార్యదర్శి రామ్నాథ్, మద్నూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ధరాస్ సాయిలు, ముఖ్య నాయకులు హనుమాన్లు, అధికారులు పాల్గొన్నారు.

అణగారిన వర్గాల అభ్యున్నతికి కృషి

- కేంద్రమాజీ మంత్రి జి.వెంకటస్వామి జయంతి వేడుకల్లో పలువురు

నవతెలంగాణ-కామారెడ్డి/మద్నూర్

కేంద్ర మాజీ మంత్రి గడ్డం వెంకటస్వామి జయంతి వేడుకను అధికారికంగా శనివారం కలెక్టరేట్‌లో నిర్వహించారు. సుదీర్ఘ కాలం పాటు కేంద్ర మంత్రిగా, పార్లమెంటు సభ్యునిగా ప్రాతినిధ్యం వహించారని, దళిత, బడుగు, బలహీన, అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం విశేషంగా కృషి చేశారనీ పలువురు కొనియాడారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో వెంకటస్వామి చిత్ర పటానికి జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్, అదనపు కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి జ్యోతి ప్రజ్వలన చేసి, పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి సురేందర్, జిల్లా ప్రణాళిక అధికారి రాజారాం, యువజన సంక్షేమ అధికారి జగన్నాథ్, జిల్లా సంక్షేమ అధికారి బావయ్య, జిల్లా పౌర సంబంధాల అధికారి ఎన్. భీమ్ కుమార్, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



కలెక్టరేట్‌లో కలెక్టర్, అధికారుల నివాళి



మద్నూర్‌లో ఎమ్మెల్యే నివాళి

జిల్లా పోలీస్ కార్యాలయంలో వెంకటస్వామి జయంతి

స్వాతంత్ర్య సమర యోధుడు, కేంద్ర మాజీ మంత్రి గడ్డం వెంకటస్వామి (కాకా) జయంతి సందర్భంగా జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లా ఎస్పీ సింధు శర్మ ఐపీఎస్ ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎస్పి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర తొలి, మలిదశ ఉద్యమాల్లో ఎంతో ముఖ్యపాత్ర పోషించారని, వివిధ హెూదాలలో ప్రజలకు సరియగు పాలన అందించినారని, కార్మికుల హక్కుల కోసం ఆయన కృషి చేశారని కొనియాడారు. కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ అడ్మిన్ కే నరసింహ రెడ్డి , ఏఆర్ డిఎస్పి యాకూబ్ రెడ్డి, డిసిఆర్బి డిఎస్పి మదన్లాల్, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ జార్జ్ , రిజర్వ్ ఇన్స్పెక్టర్ నవీన్ కుమార్, ఆర్ఎస్ఐలు, పోలీస్ సిబ్బంది, డిపిఓ సిబ్బంది పాల్గొన్నారు.

మున్సిపల్ కార్యాలయంలో..

పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో జి.వెంకటస్వామి జయంతి సందర్భంగా మున్సిపల్ చైర్పర్సన్ గడ్డం ఇందుప్రియా చంద్రశేఖర్ రెడ్డి పులమాలవేసి ఘనంగా నివాళుర్పించారు. జి.వెంకటస్వామిని అందరూ ప్రేమతో కాక అని పిలుచుకునే వారని తెలిపారు. భారత పార్లమెంట్ సభ్యుడుగా వ్యవహరించారనీ, భారత జాతీయ కాంగ్రెస్ పార్టీ నుంచి ఎంపీగా పోటీ చేసి గెలుపొంది ఎన్నో పదవులు, వివాద రహితుడిగా పేరు తెచ్చుకున్నారాన్నారు. కార్యక్రమంలో వైస్ చైర్‌పర్సన్ ఊర్తుండా వనిత రవి, మునిసిపల్ కమిషనర్ సుజాత, పట్టణ కౌన్సిలర్లు, మున్సిపల్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

నిరుపేదల పట్ల శ్రమించిన వ్యక్తి

మద్నూర్ : నిరుపేదల పట్ల శ్రమించిన వ్యక్తి జి వెంకటస్వామి అని జుక్కల్ ఎమ్మెల్యే తోటా లక్ష్మి కాంతారావు కొనియాడారు. 95వ జయంతి పురస్కరించుకొని జి వెంకటస్వామి చిత్రపటానికి పూలమాలలు వేసి ఎమ్మెల్యే నివాళులర్పించారు. ఈ సందర్భంగా జి వెంకట్ స్వామి కేంద్ర మంత్రిగా రాష్ట్ర మంత్రిగా ఎంపీ ఎమ్మెల్యేగా ప్రజల కోసం ఎంతో కృషి చేశారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ శ్రీనివాస్ పటేల్ మద్నూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ధరాస్ సాయిలు తదితరులు పాల్గొన్నారు.

అమ్మఆదర్శ పనుల నిధులు విడుదల చేయాలి

నవతెలంగాణ-కామారెడ్డి

అమ్మ ఆదర్శ పాఠశాలల్లో చేసిన పనుల నిధులను వెంటనే విడుదల చేయాలని కోరుతూ శనివారం టిపిటిఎఫ్ నాయకులు డీఈవోకు వినతి పత్రాన్ని శనివారం అందజేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. ప్రభుత్వ నిర్ణయం మేరకు ప్రభుత్వ పాఠశాలల్లో నీటి వసతి, ఎలక్ట్రిసిటీ సానిటరీ వర్క్స్ చేయించేందుకు ప్రధానోపాధ్యాయులు సొంత నిధులు వెచ్చించారని, పనులు పూర్తయినప్పటికీ 25 శాతం నిధులు మాత్రమే అడ్వాన్స్‌గా చెల్లించినట్టు తెలిపారు. దీనిపైన విద్యాశాఖ అధికారి స్పందిస్తూ ఇంజనీరింగ్ విభాగం నుంచి రావలసిన ఎంబి రికార్డ్స్ మాకు రాకపోవడం వలన ఆలస్యం అవుతుందని తెలిపారు. జిల్లా కలెక్టర్ దీనిపైన ప్రత్యేక చొరవ తీసుకొని ఇంజనీరింగ్ విభాగం నుంచి క్లియరెన్స్ తొందరగా వచ్చే విధంగా తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి సిహెచ్ అనిల్ కుమార్, జిల్లా కార్యదర్శి సిహెచ్ లింగం పాల్గొన్నారు.

కష్టకాలంలో తోడుగా ఉన్నవారికే గుర్తింపు

- మార్కెట్ కమిటీ పాలకవర్గ ప్రమాణ స్వీకారోత్సవంలో షబ్బీర్‌అలీ



ప్రమాణస్వీకారం చేస్తున్న మార్కెట్ కమిటీ సభ్యులతో షబ్బీర్‌అలీ, ఎంపీ

నవతెలంగాణ-భిక్కనూర్

మార్కెట్ కమిటీ నూతన పాలకవర్గ ప్రమాణ స్వీకారం శనివారం మార్కెట్ కమిటీ కార్యాలయ ఆవరణలో అట్టహాసంగా నిర్వహించారు. మార్కెట్ కమిటీ చైర్మన్ గా పాత రాజు, వైస్ చైర్మన్ గా స్వామి తో పాటు డైరెక్టర్లు ప్రమాణ స్వీకారం చేశారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర ప్రభుత్వ సలహాదారుడు షబ్బీర్ అలీ, పార్లమెంట్ సభ్యుడు సురేష్ కుమార్ షెట్కార్, ప్రముఖ పారిశ్రామికవేత్త తిమ్మయ్య గారి వేణుగోపాల్ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డ తర్వాత కష్టకాలంలో కూడా పార్టీలు మారని వారిని గుర్తించి వారికి అవకాశాలు కల్పించడం జరిగిందని, యువకుడైన పాత రాజును గతంలో బిఆర్ఎస్ ప్రభుత్వం ఎన్ని ఇబ్బందులకు గురిచేసినా ప్రజా సమస్యలు తీరుస్తూ కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేశాడని, కాంగ్రెస్ పార్టీ జెండా మోసిన ప్రతి కార్యకర్తకు తగిన రీతిలో గౌరవం లభిస్తుందన్నారు. మార్కెట్ పరిధిలోని దోమకొండ, బిబిపేట, రాజంపేట, బిక్కనూర్ మండలాల పార్టీ నాయకులకు డైరెక్టర్లుగా అవకాశం కల్పించినట్టు తెలిపారు. నూతన మార్కెట్ పాలకవర్గ సభ్యులు రైతుల కోసం కృషి చేయాలని, ప్రభుత్వం నుండి మార్కెట్ కమిటీకి నిధులు మంజూరు చేయించే బాధ్యత తనదన్నారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బద్దం ఇంద్రకరణ్ రెడ్డి, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కైలాస్ శ్రీనివాసరావు, డిసిసి ఉపాధ్యక్షుడు మద్ది చంద్రకాంత్ రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు భీమ్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు బల్యాల సుదర్శన్, సీనియర్ నాయకులు ఎడ్ల రాజిరెడ్డి, రమేష్, జిల్లా కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ సెక్రటరీ చేపూరి రాజు, నాలుగు మండలాల నుండి వచ్చిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, రైతులు పాల్గొన్నారు.

దుర్గమాత పూజల్లో పాల్గొన్న మాజీ వైస్ ఎంపీపీ



పూజలు చేస్తున్న మాజీ వైస్ ఎంపీపీ

నవతెలంగాణ-జక్రాన్‌పల్లి

మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన దుర్గామాత పూజల్లో మాజీ వైస్ ఎంపీపీ జితేందర్ నాయక్ శనివారం పాల్గొన్నారు. ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన దుర్గాదేవి విగ్రహం వద్ద నవరాత్రుల ఉత్సవాలలో పురస్కరించుకొని ప్రత్యేక పూజలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ బాల కిషన్, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు వినోద్, ముదిరాజ్ సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ 2

నిజామాబాద్

ఆదివారం | అక్టోబర్ 06, 2024 | www.navatelangana.com

బోధన్ గ్రామ అభివృద్ధి కమిటీ ఎన్నికకు నామినేషన్ల స్వీకరణ



నామినేషన్ స్వీకరిస్తున్న పలువురు

నవతెలంగాణ-బోధన్

బోధన్ గ్రామ అభివృద్ధి కమిటీ ఎన్నికలలో భాగంగా శనివారం నామినేషన్లు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో భాగంగా అధ్యక్ష పదవికి 3 నామినేషన్లు, ప్రధాన కార్యదర్శి పదవికి 6 నామినేషన్‌లు, కోశాధికారి పదవికి 7 నామినేషన్‌లు, ఉపాధ్యక్ష పదవికి 5 నామినేషన్‌లు, కార్యదర్శి పదవికి 6 నామినేషన్‌లు వచ్చినట్లు ఎన్నికల అధికారులు పోశెట్టి, శంకర్, అంబెల్లి శంకర్, అజయ్, సాయిలు తెలిపారు.

పాడైన చెత్త వాహనాలు

- తిరిగి వినియోగంలో తేవాలని వినతి



వినతిపత్రం అందజేస్తున్న ఇంఛార్జి జునైద్ అహ్మద్ ఖలీల్

నవతెలంగాణ-బోధన్

బోధన్ మున్సిపల్ కార్యాలయంలో నాలుగు సంవత్సరాల క్రితం కొనుగోలు చేసిన చెత్త సేకరణ వాహనాలు పాడై మూలన పడ్డాయని వాటిని తక్షణమే మరమ్మతులు చేయించి వినియోగంలోకి తీసుకురావాలని ఆమ్ ఆద్మీ పార్టీ బోధన్ నియోజకవర్గ ఇంచార్జి జునైద్ అహ్మద్ ఖలీల్ డిమాండ్ చేశారు. శనివారం మున్సిపల్ కమిషనర్ వెంకటనారాయణకు వినతిపత్రాన్ని అందజేశారు. ప్రభుత్వ నిధులతో కొనుగోలు చేసిన చెత్త సేకరణ వాహనాలపై మున్సిపల్ పాలకవర్గ సభ్యులు ఎందుకు పట్టించుకోవడం లేదని నిలదీశారు. కేవలం నాలుగు సంవత్సరాల కాలంలో ఈ వాహనాలు ఎలా పాడవుతాయని ఆయన ప్రశ్నించారు. తక్షణమే వాటిని వినియోగంలోకి తీసుకురావాలని లేనియెడల ఆందోళన చేపడతామని హెచ్చరించారు.

రెడ్‌క్రాస్ రక్తనిధి కేంద్రంలో ఉద్యోగావకాశాలు

నవతెలంగాణ-కంఠేశ్వర్

నిజామాబాద్ నగరంలోని ఖలీల్‌వాడీలో గల రెడ్‌క్రాస్ రక్తనిధి కేంద్రంలో ల్యాబ్ టెక్నిషియన్స్ కొలువు కోసం అర్హత కలిగిన అభ్యర్థుల నుంచి 10.10.2024 లోగా దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్టు రెడ్‌క్రాస్ జిల్లా చైర్మన్ బుస్స ఆంజనేయులు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇతర ఏదైనా వివరాలకు నిజామాబాద్, ఖలీల్‌వాడీ రెడ్‌క్రాస్ రోడ్‌లో గల రెడ్ క్రాస్ సొసైటీ కార్యాలయంలో సంప్రదించాలని సూచించారు.

వీఆర్ఏల కుటుంబ సభ్యులకు ఉద్యోగ అవకాశం కల్పించాలి



పుష్పగుచ్ఛం అందజేస్తున్న పలువురు

నవతెలంగాణ-బోధన్

వృద్ధాప్యంతో విధులు నిర్వహించలేని వీఆర్ఏల స్థానంలో వారి కుటుంబ సభ్యులను ఉద్యోగంలోకి తీసుకోవాలని కోరుతూ శనివారం వీఆర్ఏల కుమారులు బోధన్ సబ్ కలెక్టర్ వికాస్ మహతోకు వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లాలో 3797 మంది 61 సంవత్సరాల పైబడిన వీఆర్ఏలు ఉన్నారని వారి పిల్లలకు ఉద్యోగ బాధ్యతలు అందించాలని కోరారు. దానికోసం ప్రభుత్వం జీవో నెంబర్ 81, 85 విడుదల చేసిందని గుర్తు చేశారు. జీవో విడుదలైనప్పటి నుంచి 265 మంది వీఆర్ఏలు మృతి చెందారని వివరించారు. అర్హత కలిగిన వారి పిల్లలు 25 మంది సైతం మృతి చెందారని పేర్కొన్నారు. గత 14 నెలలుగా 25 వేల 55 మంది చేయవలసిన పనిని కేవలం 3వేల 397 మందితో చేపిస్తున్నారని వివరించారు. వారికి నియామకపత్రాలు అందజేయాలని కోరారు.

గోర్తె రాజేందర్‌కు సన్మానం




పూజలు చేస్తున్న గోర్త రాజేందర్ తదితరులు

నవతెలంగాణ-జక్రాన్‌పల్లి

సర్పంచ్‌ల ఫోరం జిల్లా మాజీ అధ్యక్షుడు గోర్తె రాజేందర్‌ను మండల కేంద్రానికి చెందిన ముదిరాజ్ సంఘం సభ్యులు శనివారం ఘనంగా సన్మానించారు. జక్రాన్‌పల్లి గ్రామంలోని ముదిరాజ్ సంఘం సభ్యుల ఆహ్వానం మేరకు దుర్గదేవి అమ్మవారిని దర్శించుకుని పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ ఉపసర్పంచ్ జక్కం చంద్రకళ బాలకిషన్ గోర్త రాజేందర్‌ను శాలువాతో ఘనంగా సన్మానించారు. మాజీ సర్పంచ్ కాటిపల్లి నర్సారెడ్డిని యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు సొప్పరి వినోద్ శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

నీటి గుంటలో పడి వ్యక్తి మృతి



నర్సింలు(ఫైల్)

నవతెలంగాణ-బోధన్

బోధన్ పట్టణంలోని రాకాసిపేట్‌కు చెందిన గుండ్ల నర్సింలు (40) శుక్రవారం రాత్రి మద్యం మత్తులో తన నివాస సమీపంలో గల కర్దం కుంటలో ప్రమాదవశాత్తు కాలు జారి పడి మృతి చెందాడు. మృతుడికి భార్య ఒక కుమారుడు, కుమార్తె ఉన్నారు. సమాచారం తెలుసుకున్న బోధన్ పట్టణ పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని బోధన్ ప్రభుత్వాసుపత్రికి తరలించారు.

పేదల పెన్నిధి.. కాకా

- వెంకటస్వామి (కాకా) జయంతి సందర్భంగా నివాళి

నవతెలంగాణ-విలేకరుల బృందం

కంఠేశ్వర్ : పేదల పెన్నిధి.. వెంకటస్వామి (కాకా) అని నిజామాబాద్ అదనపు డి.సి.పి (అడ్మిన్) బి.కోటేశ్వర రావు అన్నారు. వెంకటస్వామి (కాకా) 95వ జయంతి సందర్భంగా నిజామాబాద్ పోలీస్ కమిషనర్ కల్మేశ్వర్ సింగెనవార్, ఐ.పి.యస్. ఆదేశాల మేరకు శనివారం నిజామాబాద్ కమిషనరేటు కార్యాలయంలో ఆయన చిత్రపటానికి నివాళులర్పించారు. ఈ సందర్భంగా అదనపు డి.సి.పి (అడ్మిన్) మాట్లాడుతూ.. స్వాతంత్ర్యోద్యమంలో పాల్గొని, తెలంగాణ రాష్ట్ర సాధన పోరాటాల్లో అన్ని దశల్లోనూ స్ఫూర్తిని నిలిపారని, పేదల పెన్నిదిగా పేరుగాంచారని తెలియజేశారు. భవిష్యత్ తరాలకోసం అనునిత్యం ప్రతిఒక్కరూ కష్టపడాలని, భావి తరాల కోసం బంగారు బాట వేయాలని పోలీస్ శాఖ సిబ్బందికి అదనపు డి.సి.పి కోటేశ్వరరావు పిలుపునిచ్చారు. ఈ జయంతి సందర్భంగా అదనపు డి.సి.పి (ఎ.ఆర్) శంకర్ నాయక్, ట్రాఫిక్ ఎ.సి.పి నారాయణ, పి.సి.ఆర్, సి.ఐ శ్రీనివాస్, ఆఫీస్ సూపరింటెండెంటులు శంకర్, బషీర్, పోలీస్ కార్యాలయం సిబ్బంది సి.సి.ఆర్.బి సిబ్బంది సి.ఎస్.బి సిబ్బంది, ఐ.టి కోర్ సిబ్బంది, పోలీస్ కంట్రోల్ రూమ్ సిబ్బంది, సెంట్రల్ కాంప్లెంటు సెల్ సిబ్బంది పాల్గొన్నారు.



కంఠేశ్వర్: కాకా చిత్రపటానికి నివాళులర్పిస్తున్న పలువురు



రెంజల్‌లో...

డి.ఐ.జి జోన్-2 కార్యాలయంలో..

నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని డిఐజి జోన్-2 కార్యాలయంలో వెంకటస్వామి (కాకా) జయంతి వేడుకలను డి.ఐ.జి జోన్ 2 మేనేజర్ టి.రాజప్రసాద్ ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రేంజ్ కార్యాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

రెంజల్ : మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ శ్రావణ్ కుమార్ కేంద్ర మాజీ మంత్రి జి.వెంకటస్వామి జయంతి వేడుకల్లో ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మాజీ మంత్రి వెంకటస్వామి జయంతి వేడుకలను అధికారికంగా నిర్వహించినట్టు ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ అసిస్టెంట్ అలియా బేగం, సర్వేయర్, మజారుద్దీన్, గౌతమ్, ముజాయిద్, శంకర్, అభిషేక్, కార్యాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

కమ్మర్‌పల్లి : మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో దివంగత గడ్డం వెంకట స్వామి (కాకా) జయంతి వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. ఎంపీడీవో చింత రాజ శ్రీనివాస్ ఆధ్వర్యంలో దివంగత వెంకట స్వామి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో శ్రీనివాస్ మాట్లాడుతూ.. భారత పార్లమెంటు సభ్యుడుగా, కేంద్రమంత్రిగా వివిధ హోదాల్లో ఆయన అందించిన సేవలు మరువలేనివని అన్నారు. కార్యక్రమంలో మండల పంచాయతీ అధికారి సదానంద్, ఈజీఎస్ ఏపీవో విద్యానంద్, మండల పరిషత్ కార్యాలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వం రైతు సంక్షేమాన్ని కోరుకుంటోంది

- రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ చైర్మన్ సుంకేట అన్వేష్ రెడ్డి



మాట్లాడుతున్న విత్తనాభివృద్ధి సంస్థ చైర్మన్ అన్వేష్‌రెడ్డి

నవతెలంగాణ-ఆర్మూర్

కాంగ్రెస్ ప్రభుత్వం రైతు సంక్షేమాన్ని కోరుకుంటోందని తెలంగాణ రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ చైర్మన్ అన్వేష్ రెడ్డి అన్నారు. పట్టణంలో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ బాల్కొండ ఎమ్మెల్యే ప్రశాంత్ రెడ్డి సోయా పంటను కొనుగోలు చేయడం లేదని చేసిన వ్యాఖ్యలను ఖండిస్తున్నామన్నారు. గత ప్రభుత్వం రైతులను పట్టించుకోలేదని ఆయన విమర్శించారు. ఇప్పటికే కొన్నిచోట్ల ప్రభుత్వం సోయా కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిందని అన్నారు. ఇదే మంత్రి గత పది సంవత్సరాల కాలంలో అధికారంలో ఉండి రైతుల సంక్షేమాన్ని విస్మరించారని, దాంతో రైతులు అనేక విధాలుగా నష్టపోయారని అన్నారు. ఆర్మూర్ ప్రాంత రైతులు మక్క విషయంలో సన్నాల విషయంలో పట్టించుకోలేదని, ఎర్ర జొన్నలు, పసుపు పంట విషయంలో పట్టించుకోలేదని, మతిభ్రమించి మాట్లాడుతున్నారని అన్నారు. గత ప్రభుత్వం నిర్మల్ ఆదిలాబాద్ జిల్లాలో తెల్లజొన్నలను కొనుగోలు చేయకపోతే అక్కడకు వెళ్లి ధర్నాలు సైతం చేస్తే అరెస్టు చేయించినట్టు తెలిపారు. జూన్ చివరలో వర్షాలు పడే సమయంలో కొనుగోలు చేసినట్టు తెలిపారు. ఆయన సొంత గ్రామంలోని మార్క్‌ఫెడ్ ద్వారా కొనుగోలు చేసినట్టు, బోధన్‌తో పాటు నేడు కమ్మర్‌పల్లిలో సైతం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు పాల్గొన్నారు.

నిరుపేదలకు భూమి హక్కు పట్టాలు ఇప్పించాలి

- ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్‌కు వినతి

నవతెలంగాణ-బోధన్

సాలూర మండలంలోని మందర్న గ్రామంలో గల ఎస్సీ, బీసీ నిరుపేద కుటుంబాలు గత 30 సంవత్సరాలుగా ప్రభుత్వ భూమిని సాగు చేసుకుంటున్నారని కావున వారికి భూమి హక్కు పట్టాలు ఇప్పించాలని ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు నాగురావు, విద్యాసాగర్ శుక్రవారం ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మెన్‌కు వినతిపత్రాన్ని అందజేశారు. 30 సంవత్సరాలుగా ప్రభుత్వ భూమిని సాగుచేస్తూ పంటలు పండించుకుంటూ జీవనం కొనసాగిస్తున్నారని తెలిపారు. వారికీ ఎటువంటి ఉద్యోగాలు లేవని, కుటుంబాలు దీనస్థితిలో ఉన్నాయని కావున వారికి భూమి పట్టాలిచ్చి ఆదుకోవాలని కోరారు. పట్టా పాసుబుక్‌లు, ఇండ్లకు సంబంధించిన పట్టాలు ఇప్పించి రైతు భరోసా, రైతుబీమా, ఉచిత కరెంటు సరఫరా విషయంలో మాకు అన్ని విధాలుగా న్యాయం చేయాలని కోరారు. ఈ విషయంపై చైర్మన్ సానుకూలంగా స్పందించి పై అధికారులతో మాట్లాడి సమస్య పరిష్కరించడానికి తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చినట్లు వారు తెలిపారు.



ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్‌కు వినతిపత్రాన్ని అందజేస్తున్న పలువురు

పలుచోట్ల బతుకమ్మ సంబురాలు

నవతెలంగాణ-కమ్మర్‌పల్లి/ఆర్మూర్

మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శనివారం బతుకమ్మ సంబరాలను ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా మన తెలంగాణ సంస్కృతిని ఇనుమడింపజేసే విధంగా విద్యార్థులకు అధ్యాపకులు పలు సూచనలు చేస్తూ మన సంస్కృతి సంరక్షణలో స్త్రీల పాత్ర ఎంతో ఘనణీయమైనదని తెలియజేశారు. తెలంగాణ అంటేనే బతుకు కోసము నిరంతరము పోరాటం సలిపి ఇందులో విజయం సాధించడంలో మహిళల పాత్ర చాలా గొప్పదన్నారు. తెలంగాణలో బతుకమ్మ పండుగకు పునర్వైభవం చేకూరిందని చెప్పడంలో అతిశయోక్తి లేదన్నారు. ఇది పువ్వులను భక్తితో పూజించడమే కాదు ప్రకృతిలో దొరికినటువంటి ప్రతి వస్తువును అది రమణీయంగా అందర్నీ ఆకర్షిస్తుందన్నారు. స్త్రీలు సౌందర్య ఆరదకులు కాబట్టి ఈ బతుకమ్మను ఓర్పుతో భక్తి శ్రద్ధలచేత గొప్పగా తయారు చేసుకొని తొమ్మిది రోజులు ఆమెను వేడుకుంటూ మా జీవనంలో నూతన వెలుగులు ప్రసాదించమని గౌరమ్మను వేడుకుంటూ ఈ ఉత్సవాన్ని జరుపుకుంటారని అధ్యాపకులు తెలియజేశారు. జీవితంలో అత్యంత గొప్పస్థాయికి చేరుకొని మీ తల్లిదండ్రులకు, అధ్యాపకులకు క్రమశిక్షణతో పాటు మంచిపేరును అందించాలని కోరారు. ఇంటర్ మొదటి సంవత్సరం విద్యార్థులు ప్రభుత్వ జూనియర్ కళాశాలకు కీర్తిప్రతిష్ఠలను అందించటమే కాకుండా తోటి విద్యార్థులకు ఆదర్శంగా నిల్చారని పేర్కొన్నారు. ప్రభుత్వ కళాశాలలు కూడా ప్రయివేటు కళాశాలకు దీటుగా విద్యను అందించడంలో ఏమాత్రం తీసిపోకుండా ఉన్నాయన్నారు. ఏ విధమైన న్యూనతకు లోనుకాకుండా ధైర్యంగా నిలబడి గెలవాలని విద్యార్థులకు సూచించారు. అనంతరం విద్యార్థినిలు సాంస్కృతిక నృత్యాలతో పాటు మంచి బతుకమ్మ పాటలను పాడుతూ బతుకమ్మ ఆడారు. ఊరేగింపుగా వెళ్లి గ్రామ శివారులోని చెరువుల బతుకమ్మలను నిమజ్జనం చేశారు. కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు డాక్టర్ మండలోజు నరసింహస్వామి, పల్లె శ్రీనివాస్ గౌడ్, గోపి గౌడ్, జూనియర్ లెక్చరర్ల అసోసియేషన్ ప్రెసిడెంట్ లక్ష్మీనారాయణ, సాయికుమార్, మురళీకృష్ణ, బుచ్చయ్య, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

అంగన్వాడీ కేంద్రంలో బతుకమ్మ సంబరాలు..

ఆర్మూర్ : మండలంలోని మగ్గిడి గ్రామ అంగన్వాడీ కేంద్రంలో బతుకమ్మ పండగ వేడుకలు సంబురంగా నిర్వహించారు. చిన్నారులతో తీరొక్క పూలతో బతుకమ్మలను పేర్చి ఒకచోట పేర్చి పాటలు పాడుతూ బతుకమ్మ ఆడారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ సూపర్వైజర్ నీరజ, టీచర్ పుష్ప, ఆశావర్కర్, చిన్నారుల తల్లులు తదితరులు పాల్గొన్నారు.



కమ్మర్‌పల్లి: ప్రభుత్వ జూనియర్ కళాశాలలో బతుకమ్మ సంబరాలు



ఆర్మూర్ : అంగన్‌వాడీ కేంద్రంలో

నూతనంగా ఎన్నికైన టీఎన్జీవో అధ్యక్ష కార్యదర్శులకు సన్మానం



సన్మానించిన పలువురు

నవతెలంగాణ-జక్రాన్‌పల్లి

నూతనంగా ఎన్నికైన నిజామాబాద్ టీఎన్జీవోస్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులను ఐకెపి డిఆర్డీఏ జేఏసీ పక్షాన శనివారం ఘనంగా సన్మానించారు. తిరిగి ఎన్నికైన టీఎన్జీవోస్ అధ్యక్షుడిగా అలుక కిషన్, కార్యదర్శి అమృతరావును ఐకెపి డిఆర్డీఏ నిజామాబాద్ జేఏసీ పక్షాన శాలువాలతో పూలమాలతో ఘనంగా సన్మానించి పూల బోకేలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఐకెపి ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు బత్తుల మాణిక్యం, ఐకెపి కమ్యూనిటీ కోఆర్డినేటర్ల జిల్లా అధ్యక్షుడు రవి, డిపిఎంలు, ఏపీఎంలు, కమ్యూనిటీ కోఆర్డినేటర్లు పాల్గొన్నారు.

గల్ఫ్ మృతునికి అశ్రునయనాలతో అంత్యక్రియలు



నవతెలంగాణ-కమ్మర్‌పల్లి

మండలంలోని ఉప్లూర్ గ్రామానికి చెందిన గల్ఫ్ మృతుడు బైరగోని అరవింద్ అంత్యక్రియలను శనివారం కుటుంబ సభ్యుల, గ్రామస్తుల అశ్రునయనాలతో నిర్వహించారు. బతుకుదెరువు కోసం సుమారు 8 నెలల క్రితం మలేషియా వెళ్ళిన అరవింద్ గత నెల 29న ఆత్మహత్య చేసుకున్నాడు. ఆరు రోజుల అనంతరం శనివారం ఉదయం అరవింద్ మృతదేహం స్వగ్రామం చేరింది. కుటుంబ సభ్యుల, బంధువుల, గ్రామస్తుల అశ్రునయనాల మధ్య అంతిమయాత్ర నిర్వహించి అంత్యక్రియలను పూర్తి చేశారు. గ్రామంలో అందరితో కలివిడిగా ఉండే అరవింద్ బతుకుదెరువు కోసం మలేషియా వెళ్లి ఆత్మహత్య చేసుకోవడం గ్రామస్తులను కలిసివేసింది. యువకుడు మృతితో గ్రామంలో విషాద ఛాయలు నెలకొన్నాయి.

సబ్‌మెర్సిబుల్ పంప్, స్టార్టర్లపై అవగాహన కలిగి ఉండాలి

- మిషన్ భగీరథ డిఈ గంగారం



మాట్లాడుతున్న అధికారి

నవతెలంగాణ-జక్రాన్‌పల్లి

సబ్‌మెర్సిబుల్ పంప్, స్టార్టర్లపై గ్రామ మంచినీటి సహాయకులు అవగాహన కలిగి ఉండాలని మిషన్ భగీరథ డిఈ గంగారం అన్నారు. శనివారం మండలంలోని అర్గుల్ గ్రామంలో మిషన్ భగీరథ కార్యాలయంలో గ్రామ పంచాయతీ సహాయకులకు మూడవరోజు శిక్షణ తరగతులు నిర్వహించారు. ఈ సందర్భంగా మిషన్ భగీరథ అధికారులు గ్రామ మంచినీటి సహాయకులకు శిక్షణలో భాగంగా మాట్లాడుతూ గ్రామంలోని వాటర్ ట్యాంకుల్లో మిషన్ భగీరథ వాటర్ నింపాలంటే మొదటగా సబ్‌మెర్సిబుల్ పంపు ఏ విధంగా నడుస్తుంది, ఏ విధంగా చెడిపోతుందో తెలిసి ఉండాలని అన్నారు. అదేవిధంగా వాటికి సంబంధించిన స్టార్టర్లు ఏ విధంగా ఉంచుకోవాలి, ఏ రకంగా వాడాలో తెలియజేశారు. శిక్షణలో భాగంగా మంచినీటి సహాయకులకు ప్రాక్టికల్‌గా ఒక సబ్‌మెర్సిబుల్ పంపు తీసుకువచ్చి ఏ విధంగా కనెక్షన్ ఇవ్వాలి, ఏ విధంగా స్టార్టర్‌కు కనెక్షన్ ఇవ్వాలి, ఏ విధంగా సబ్మెర్సిబుల్ పంపులు స్టార్టర్లను కాపాడుకోవాలో తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మిషన్ భగీరథ డిఈలు, ఏఇ, చైన్ మెన్లు రొడ్డ సాయన్న, మధు అన్ని గ్రామాల నుంచి వచ్చిన గ్రామ మంచినీటి సహాయకులు తదితరులు పాల్గొన్నారు.

కూలీలకు పని కల్పించాలి



మాట్లాడుతున్న ఎంపీడీవో

నవతెలంగాణ-లింగంపేట్

గ్రామాల్లో కూలీలకు పని కల్పించాలని ఎంపీడీవో నరేష్ క్షేత్ర సహాయకులకు సూచించారు. శనివారం మండల పరిషత్ కార్యాలయంలో క్షేత్ర సహాయకుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో జాతీయ గ్రామీణ ఉపాధి చట్టం కింద ప్రతి కూలికి పని కనిపించేలా క్షేత్రస్థాయికులు చూడాలన్నారు. ఉపాధి హామీ చట్టం కింద పనులు చేపట్టాలని గ్రామాల్లో పారిశుధ్యం లోపించకుండా డంపింగ్ యార్డ్ వైకుంఠదామం పార్కులు పిచ్చి మొక్కలు పెరగకుండా చూడాలన్నారు. ఉపాధి హామీ చట్టం కింద కూలీల చేత పిచ్చి మొక్కలను తొలగించాలన్నారు. ఈ సమావేశంలో క్షేత్ర సహాయకులు పవన్ లక్ష్మణ్ సాయిలు కుమార్ సాయి గౌడ్ తదితరులున్నారు.

షబ్బీర్‌అలీకి విరాళాలు అందజేత



విరాళం అందజేస్తున్న పలువురు

నవతెలంగాణ-కామారెడ్డి

ఖమ్మం జిల్లా వరద బాధితుల కోసం రాష్ట్ర నిరుద్యోగ కళాకారుల సంఘం పిలుపుమేరకు కామారెడ్డి నిరుద్యోగ కళాకారుల సంఘం అధ్యక్షులు సొంటెంసాయిలు నాయకత్వంలో వరద బాధితుల సహాయ నిధిని కామారెడ్డి జిల్లాలో షాపులు, హెూటల్లు, పుర ప్రముఖుల ద్వారా సేకరించారు. మొత్తం రూ. 23,850 నగదును మాజీ మంత్రి, ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీ చేతుల మీదుగా రాష్ట్ర నిరుద్యోగ కళాకారుల సంఘానికి అందజేసినట్టు తెలిపారు. ఈ నిధులను రాష్ట్ర కమిటీ సీఎం సహాయ నిధి కింద జమ చేస్తారని అధ్యక్షులు సాయిలు అన్నారు. ఈ కార్యక్రమంలో సొంటెం రాజలింగం యాదవ్, అన్నె బోయిన శ్రీనివాస్ యాదవ్, శంకర్ గౌడ్, వడ్ల వెంకన్న, కే కిషన్, దేవరాజ్, ఎస్ శ్యామ్, గడ్డం శ్రీనివాస్, డప్పు స్వామి, శ్రీనివాస్, నర్సింలు తదితరులు పాల్గొన్నారు.



కామారెడ్డి: బతుకమ్మ సంబరాల్లో పాల్గొన్న మున్సిపల్ చైర్‌పర్సన్



రామారెడ్డి: ప్రభుత్వ జూనియర్ కళాశాలలో



సదాశివనగర్: జూనియర్ కళాశాలలో

ఒక్కేసిపువ్వేసి చందమామ..

సంబురంగా బతుకమ్మ వేడుకలు

నవతెలంగాణ-కామారెడ్డి/సదాశివనగర్/రామారెడ్డి

కామారెడ్డి జిల్లా కేంద్రంలోని ఎస్ఆర్‌కే, ఆర్‌కే, పిజేఆర్, స్ఫూర్తి ఒకేషనల్ ప్రైవేట్ కళాశాలల్లో శనివారం బతుకమ్మ సంబరాలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మున్సిపల్ చైర్ పర్సన్ గడ్డం ఇందుప్రియ చంద్రశేఖర్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై బతుకమ్మ వేడుకలను ప్రారంభించారు. బతుకమ్మ కార్యక్రమంలో భాగంగా కళాశాలకు చెందిన మహిళలతో కలిసి బతుకమ్మ ఆడారు. ఈ సందర్భంగా చైర్ పర్సన్ మాట్లాడుతూ తెలంగాణలో ప్రతి ఇంట్లో బతుకమ్మ సంబరాలు చేసుకుంటారన్నారు. బొడ్డెమ్మతో మొదలుకొని ఎంగిలిపువ్వు బతుకమ్మ, అట్ల బతుకమ్మ, సద్దుల బతుకమ్మ తదితర బతుకమ్మలను పేరుస్తూ ఇలా దేని ప్రత్యేకత దానికే ఉంటుందన్నారు. తొమ్మిది రోజుల పాటు అత్యంత వైభవంగా రంగు రంగుల పూలతో ప్రతి ఆడపడుచు ఇంట్లో బతుకమ్మను తీర్చుకొని కాలనీవాసులతో కలిసి ఆడటంలో తెలంగాణ మహిళలు ముందుంటున్నారన్నారు. తెలంగాణలో వెయ్యి ఏళ్లుగా బతుకమ్మను ఇక్కడి ప్రజలు తమ ఇంటి దేవతగా పూజిస్తున్నారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో కాలేజ్, ప్రిన్సిపాల్ ఏం. జైపాల్ రెడ్డి, కళాశాలల చైర్మన్ గురు రాఘవేందర్ రెడ్డి, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

జూనియర్ కాలేజీలో బతుకమ్మ సంబరాలు

సదాశివనగర్ : మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో బతుకమ్మ సంబరాలు శనివారం ఘనంగా నిర్వహించారు. బతుకమ్మ తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలకు నిలయమైనటువంటి బతుకమ్మ ఆడబిడ్డల ఘనమైన పండుగ అని ప్రిన్సిపాల్ ఎం.డి అజ్మల్ ఖాన్ తెలిపారు.

అనంతరం బతుకమ్మ లను దగ్గరలో ఉన్న కుంటలో నిమజ్జనం చేశారు. కార్యక్రమంలో కళాశాల అధ్యాపక బృందం ప్రకాష్, లక్ష్మి ,మల్లయ్య,రమేష్, రాజేందర్ ,చంద్రశేఖర్ సుధాకర్, చంద్రశేఖర్, హసీనా, సునీత ,గౌతమ్ బుద్ధ, రాజ్ కుమార్ గంగారం ,లింబవ్వ, రాజు తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ జూనియర్ కాలేజీలో బతుకమ్మ ఉత్సవాలు

రామారెడ్డి : మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శనివారం అధ్యాపకులు, విద్యార్థులు కలిసి బతుకమ్మ ఉత్సవాలను నిర్వహించారు. బతుకమ్మలను పేర్చి, లయ బద్ధ చప్పట్లతో బతుకమ్మ పాటలతో ఆడి పాడారు. సాంస్కృతి, సంప్రదాయాలకు బతుకమ్మ నిదర్శనమని, బతుకమ్మ విశిష్టతపై విద్యార్థులకు అధ్యాపకులు తెలిపారు.

దంపతులకు ప్రశంసాపత్రాలు

నవతెలంగాణ-కామారెడ్డి

కామారెడ్డి మున్సిపల్ పరిధిలోని లింగాపూర్ గ్రామానికి చెందిన రాజనీతి శాస్త్ర లెక్చరర్ ఉమాశేషారావు వైద్య దోమకొండ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విధులు నిర్వహిస్తూ దేవినవరాత్రులుపురస్కరించుకుని మహతీ కవి సంగం మం కరీంనగర్ వారు నిర్వహించిన శైలి పుత్రి, బ్రహ్మ చారిణి అవతారంపై ఆయన, ఆయన సతీమణి ఉత్తమ కవితలు రాసినందులకు ప్రశంసాపత్రాలు అందజేసినట్టు ఆయన తెలిపారు. తనతో పాటు సతీమణి ఉమారాణి వైద్యకు ఆన్‌లైన్‌లో ప్రశంసా పత్రాన్ని అందజేశారని ఉమాశేషారావు వైద్య తెలిపారు.

7న గాంధారిలో విద్యుత్ వినియోగదారుల పరిష్కార వేదిక

నవతెలంగాణ-గాంధారి

గాంధారి మండల కేంద్రంలోని విద్యుత్ ఉపకేంద్రంనందు విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కార వేదిక సోమవారం ఉదయం 10.30 గంటల నుంచి మధ్యాహ్నం 1:00 గంటల నిర్వహించనున్నట్టు విద్యుత్ డీఈఈ వై.విజయసారథి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. గాంధారి, సర్వాపూర్, లింగంపేట్, శెట్పల్లి సంగారెడ్డి సెక్షన్ల పరిధిలోని విద్యుత్ వినియోగ దారులు ఈ అవకాశాన్ని వినియోగించు కోవాలని సూచించారు.

ఎమ్మెల్యేకు సన్మానం



ఎమ్మెల్యేను సన్మానిస్తున్న పలువురు

నవతెలంగాణ-మద్నూర్

ఇన్‌చార్జి కార్యదర్శిగా విధులు చేపట్టిన తర్వాత మొట్టమొదటిసారిగా జుక్కల్ ఎమ్మెల్యే తోటా లక్ష్మి కాంతారావు మద్దతు ధర సోయా పంట కొనుగోలు కేంద్రం ప్రారంభోత్సవంలో భాగంగా మార్కెట్ యార్డుకు వచ్చిన సందర్భంగా మద్నూర్ మార్కెట్ కమిటీ ఇన్చార్జి కార్యదర్శి రామ్‌నాథ్ ఆధ్వర్యంలో సిబ్బంది కలిసి ఎమ్మెల్యేకు శాలువాతో ఘనంగా సత్కరించారు.

సీఎం రిలీఫ్ ఫండ్ లబ్ధిదారులకు చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే



నవతెలంగాణ-మద్నూర్

మద్నూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ ఆవరణంలో శనివారం నాడు మద్దతు ధర సోయా పంట కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన అనంతరం జుక్కల్ ఎమ్మెల్యే తోటా లక్ష్మి కాంతారావు మార్కెట్ యార్డులో పలువురికి సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందజేశారు. ఈ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో లబ్ధిదారులతోపాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు

ఎన్నారై పాలసీపై అసెంబ్లీలో గళం విప్పండి

నవతెలంగాణ-రామారెడ్డి

ఎన్నారై పాలసీ పై అసెంబ్లీలో గళం విప్పాలని గల్ఫ్ రామారెడ్డి మండల అధ్యక్షులు బండ సురేందర్ రెడ్డి శుక్రవారం రాత్రి కామారెడ్డి శాసన సభ్యులు కాటిపల్లి వెంకట రమణారెడ్డిని బహరేన్ లో మర్యాదపూర్వకంగా కలిసి విన్నవించారు. ఎన్ఆర్ఐ పాలసీ అమలు చేస్తానని బి ఆర్ ఎస్ ప్రభుత్వం అమలు చేయలేదని, కాంగ్రెస్ ప్రభుత్వం గల్ఫ్ దేశంలో, వలస కార్మికుడు చనిపోతే రూ 5 లక్షలు కుటుంబానికి చెల్లిస్తామని చెప్పిన, కేరళ తరహా గల్ఫ్ కార్మికుల కోసం ఎన్నారై పాలసీని అమలు చేసి, బడ్జెట్లో రూ 500 కోట్లు కేటాయించాలని, గల్ఫ్ కార్మికుల సమస్యలపై, కార్మికుల తరపున అసెంబ్లీలో మాట్లాడి, న్యాయం జరిగేలా ప్రయత్నించాలని సూచించారు. అసెంబ్లీలో గల్ఫ్ కార్మికుల సమస్యలపై మాట్లాడి, సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని వెంకట రమణారెడ్డి తెలిపారు

ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన కలిగి ఉండాలి

నవతెలంగాణ-నసురుల్లాబాద్

ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన కలిగి ఉండాలని ఎస్ఎస్‌టి సేవా సంస్థ సిబ్బంది సూచించారు. శనివారం నసురుల్లాబాద్ మండలంలోని దుర్కి గ్రామంలో మహిళ సంఘ సభ్యులతో అర్థిక అక్షరాస్యతపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా బాన్సువాడ స్వచ్ఛంద సేవా సంస్థ ఎస్ఎస్‌టి నిర్వాహకులు మాట్లాడుతూ ఆర్థిక అక్షరాస్యత కష్టపడి సంపాదించిన వాటికి విలువ, గుర్తింపు తీసుకవస్తుందన్నారు. భవిష్యత్ ప్రణాళికలో ఆర్థిక అక్షరాస్యత కీలక పాత్ర పోషిస్తుందన్నారు. ఆర్థిక వ్యవహారాలు, రిజర్వ్ బ్యాంక్ గుర్తించిన ఆర్థిక సంస్థల్లో పొదుపు చేసుకోవాలని సూచించారు. ఈ ఆర్థిక సంస్థలలో ఆర్థిక మోసాలు జరిగితే రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ అంబుడ్స్ మెన్ ద్వారా పరిష్కారం పొందవచ్చు అన్నారు. అలాగే, గ్రామీణ ప్రాంతాలకు చెందిన మహిళలు పొదుపు ఎక్కడ చేసుకోవాలి. మన డబ్బుకు భద్రతపై అవగాహన కల్పించారు. అలాగే సైబర్ మోసాలు, ఆన్ లైన్ మోసాలపై జాగ్రత్తగా ఉండాలని సూచించారు. ఏటీఎం వాడడం వల్ల ఉపయోగాలు, డిజిటల్ పేమెంట్స్, భీమా పథకాలు, సుకన్య సమృద్ధి యోజన పథకాల పైన అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో కళాజాత బృందం సేవా సంఘ కౌన్సిలర్లు బాలకృష్ణ, పర్వయ్య, అనుదీప్ మహిళలు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

జూనియర్ కాలేజీకి ఇద్దరు అధ్యాపకుల కేటాయింపు

నవతెలంగాణ-బీబీపేట్

బీబీపేట్ మండల కేంద్రంలోని ప్రభుత్వ కళాశాలకు ఇద్దరు అధ్యాపకులను ప్రభుత్వం నియమించినట్లు ఉత్తర్వులు జారీ చేశారని బీబీపెట్ ప్రభుత్వ కళాశాల ఇంచార్జి ప్రిన్సిపాల్ జి.శంకర్ శనివారం తెలిపారు. గతేడాది ప్రారంభించిన కళాశాలకు ఇంగ్లీషు, రసాయన శాస్త్రం అధ్యాపకులను కేటాయించిందని తెలిపారు. త్వరలో మరిన్ని అతిథి ఇతర పోస్టులు కూడా బీబీపేట్ ప్రభుత్వ కళాశాలకు వచ్చే అవకాశం ఉన్నట్టు చెప్పారు. ఇంటర్మీడియట్‌లో అడ్మిషన్లు తీసుకోవడానికి ఈ నెల 15 వరకు గడువు ఉందని, విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవలని సూచించారు. ఎంపీసీ, బైపీసీ, సీఈసీ, హెచ్ఈసీ గ్రూపులలో ఇంగ్లీష్, తెలుగు మీడియంలలో అందుబాటులో ఉన్నాయని తెలిపారు.

రైతులకు ఇచ్చిన హామీలు అమలు చేయాలి

నవతెలంగాణ-గాంధారి

కామారెడ్డి జిల్లా కేంద్రంలో భారతీయ కిసాన్ సెల్ ఆధ్వర్యంలో కామారెడ్డిలో నిర్వహించిన భారీ బహిరంగ సభకు మండలం నుంచి పెద్ద మొత్తంలో రైతులు తరలి వెళ్లారు. ఈ సందర్భంగా భారతీయ కిసాన్ సెల్ మండల ప్రతినిధులు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాకముందు వరంగల్ రైతు డెకరేషన్ లో ప్రకటించిన రెండు లక్షల రుణమాఫీని ఇలాంటి ఆంక్షలు లేకుండా అమలు చేయాలని రైతు ప్రతినిధులు డిమాండ్ చేశారు. పార్టీలు వేరైనా రైతులందరూ రైతు సమస్యల కోసం పోరాటం కొనసాగించాలని ప్రతినిధులు పిలుపునిచ్చారు.

బీఆర్ఎస్ అన్ని వేళలో అండగా ఉంటది

- మాజీ ఎమ్మెల్యే హనుమంత్ షిండే



ఇన్సూరెన్స్ చెక్కును అందజేస్తున్న మాజీ ఎమ్మెల్యే

నవతెలంగాణ-నిజాంసాగర్

బీఆర్ఎస్ పార్టీ అన్ని వేళలో ప్రజలకు కార్యకర్తలకు అండగా ఉంటుందని మాజీ ఎమ్మెల్యే హనుమంత్ షిండే అన్నాడు. శనివారం మండలంలోని నర్సింగ్ రావు పల్లి గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ సభ్యత్వం తీసుకున్న బోట్ల పండరి రోడ్డు ప్రమాదంలో మే నెలలో మరణించగా ఆయనకు బిఆర్ఎస్ పార్టీ సభ్యత్వం ఉన్నందున పార్టీ ఇన్సూరెన్స్ రెండు లక్షల రూపాయల చెక్కును వారి కుటుంబ సభ్యులకు శనివారం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పార్టీని నమ్ముకున్న వాళ్ళకి పార్టీ అన్ని విధాలుగా అండగా ఉంటుందని ఆయన భరోసానిచ్చారు. కార్యకర్తలు ఎవరు కూడా అధైర్య పడద్దని ఆయన అన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు పట్లోళ్ల దుర్గారెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ మనోహర్, రమేష్ గౌడ్, గైని విటల్, సుదర్శన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రుణాలను సద్వినియోగం చేసుకొని మహిళా శక్తిగా ఎదగాలి



మాట్లాడుతున్న పలువురు

నవతెలంగాణ-ఎల్లారెడ్డి

ప్రభుత్వం స్వయం సహాయక సంఘాలకు ఇచ్చే నిధులతో మహిళలు అభివృద్ధి చెందాలని ఐకెపి సీసీ సావిత్రి అన్నారు. శనివారం ఎల్లారెడ్డి మండల పరిధిలోని మల్లయ్య పల్లి గ్రామంలో మహిళా సంఘ సభ్యులతో ఆమె సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆమె మాట్లాడుతూ ప్రభుత్వం ఇచ్చే రుణాలను సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా అభివృద్ధి చెందాలని సూచించారు. ప్రభుత్వం ఇచ్చే రుణాలతో గేదెలు, నాటు కోళ్ళ, టైలరింగ్ వంటి పరిశ్రమల ద్వారా మహిళా శక్తిగా ఎదిగి ఆర్థికంగా అభివృద్ధి చెందాలన్నారు. ఈ సమావేశంలో ఎంపీఓ ప్రకాష్ మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణలో కూడా మహిళలు భాగం కావాలన్నారు.గ్రామాలలో ప్లాస్టిక్ ను నిర్మూలించడానికి స్టీల్ గ్లాసులు ప్లేట్లు కొనుగోలు చేసి గ్రామాలలో జరిగే ఫంక్షన్లకు అద్దెకు ఇచ్చి తద్వారా సంఘాలు లాభాలు పొందవచ్చని సూచించారు. దీని ద్వారా భూకాలుష్యం తగ్గుతుందన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి రాజు స్థానిక మహిళలు తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి ఆర్థికసాయం

నవతెలంగాణ-ఎల్లారెడ్డి

ఎల్లారెడ్డి మండల పరిధిలోని కొక్కొండ గ్రామంలో గత 3రోజుల క్రితం బహిర్భూమికి వెళ్లి ప్రమాదవశాత్తు చెరువుకుంటలో పడి యువకుడు మరణించగా.. బాధిత కుటుంబానికి శనివారం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కురుమ సాయిబాబా కుటుంబ సభ్యులను పరామర్శించి ఆర్థిక సహాయం అందించారు. కుటుంబ సభ్యులకు మనోధైర్యం కల్పించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. యువకుని తండ్రి యాదగిరికి ఆర్థిక సహాయం అందించారు. ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్మోహన్ రావు దృష్టికి తీసుకెళ్తానన్నారు.

వెంకటేశ్వర స్వామిని దర్శించుకున్న ఎమ్మెల్యేలు

- అధికారులతో సమీక్షా సమావేశం



సమీక్షా సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్యేలు, సలహాదారుడు పోచారం

నవతెలంగాణ-నసురుల్లాబాద్

రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ సలహాదారుడు పోచారం శ్రీనివాస్ రెడ్డి రాష్ట్ర ఆగ్రో సంస్థ చైర్మన్ కాసుల బాలరాజ్ జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంత్ శనివారం బీర్కూర్ మండలం తిమ్మాపూర్ తెలంగాణ తిరుమల తిరుపతి వేంకటేశ్వం స్వామిని దర్శించుకున్నారు. అనంతరం బాన్సువాడ నియోజవర్గంలో రోడ్డు విస్తీర్ణ పనులు సాగడంతో జాతీయ రహదారి అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ప్రజలకు ఇబ్బంది కలగకుండా రోడ్డు పనులు చేసుకోవాలని సూచించారు. తిరుమల తిరుపతి దేవస్థానంలో బాన్సువాడ ఎమ్మెల్యే జుక్కల్ ఎమ్మెల్యే రాష్ట్ర అగ్ర సంస్థ చైర్మన్ కాసుల బాలరాజ్‌లు ముగ్గురి కలయిక బాన్సువాడ నియోజవర్గంలో చర్చనీయాంశమైంది. ఈ కార్యక్రమంలోఎన్ హెచ్ అధికారులు, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పెరిక శ్రీనివాస్ మాజీ ఎంపీపీలు పాల్య విఠల్, రఘు, నాయకులు నాగేశ్వరరావు వెంకట నరసరాజు అప్పారావు ప్రతాప్ సింగ్, శశిధర్, జుక్కల్ నియోజవర్గ నాయకులు కార్యకర్తలు. తదితరులు పాల్గొన్నారు.

ఆలయం హుండీ లెక్కింపు

బీర్కూర్ మండలం తిమ్మాపూర్ తిరుమల తిరుపతి దేవస్థానం ఆలయ హుండీని శనివారం రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ సలహాదారుడు పోచారం శ్రీనివాస్ రెడ్డి సమీక్షంలో లెక్కించారు. ఆలయ ప్రధాన మండపంలో కూర్చొని మూడు నెలల హుండీని లెక్కించగా 6 లక్షల 58 వేల రూపాయల ఆదాయం వచ్చింది. హుండీ ద్వారా వచ్చిన డబ్బులను బ్యాంకులో జమ చేయనున్నట్టు తెలిపారు. ఆ నిధులు ఆలయ అభివృద్ధికి ఖర్చు చేయనున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ పెరిక శ్రీనివాస్, మాజీ ఎంపీపీలు పాల్య విఠల్, రఘు, నాయకులు నాగేశ్వరరావు వెంకట నరసరాజు అప్పారావు ప్రతాప్ సింగ్, శశిధర్, ఆలయ అర్చకులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఎస్సీ వర్గీకరణ అమలు చేయకుండా

డీఎస్సీ ఫలితాలు విడుదల అన్యాయం



మాట్లాడుతున్న ఎమ్మార్పీఎస్ నాయకులు

నవతెలంగాణ-దోమకొండ

రాష్ట్ర ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణ అమలు చేయకుండా డీఎస్సీ ఫలితాలు విడుదల చేయడం మాదిగలను విస్మరించడమే అని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి కంతి పద్మారావు బట్ట వెంకట్‌రాములు అన్నారు. మండల కేంద్రంలో శనివారం విలేకరుల సమావేశం నిర్వహించి మాట్లాడారు. సుప్రీంకోర్టు వచ్చినవెంటనే సీఎం రేవంత్ రెడ్డి శాసనసభలో వర్గీకరణ చేసే మొదటి సీఎం తానే అనడంతో మాదిగలు నమ్మి రెండు నెలలు ఎదురు చూశామని అయినా ఇంకా రాష్ట్ర ప్రభుత్వం సీఎం రేవంత్ రెడ్డి మాదిగలను మోసం చేసి ప్రయత్నం చేస్తున్నారని అన్నారు. మాదిగలను విస్మరించినందుకు నిరసనగా అక్టోబర్ 9 నాడు డీఎస్సీ ఉద్యోగస్తులను నియామక పత్రాలు ఇస్తున్న రోజున జిల్లా కేంద్రంలో అంబేద్కర్ విగ్రహం దగ్గర నుండి కలెక్టర్ కార్యాలయం వరకు నల్ల జెండాలతో నిరసన తెలుపుతామని తెలిపారు. కార్యక్రమంలో ఎమ్మారిపిఎస్ నాయకులు సాయికుమార్, మహిళా కమిటీ అధ్యక్షురాలు లావణ్య, కుంటి లక్ష్మన్,నర్సింలు తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే సారు.. మాకు జీతాలు ఇప్పించండి

పారిశుధ్య కార్మికుల విన్నపం



అధికారులతో ఫోన్‌లో మాట్లాడుతున్న ఎమ్మెల్యే

నవతెలంగాణ-మద్నూర్

మండల కేంద్రంలోని మేజర్ గ్రామపంచాయతీ పరిధిలో విధులు నిర్వహించే పారిశుధ్య కార్మికులకు ఎనిమిది మాసాల నుంచి జీతాలు రావడంలేదని పారిశుధ్య కార్మికులు తెలిపారు. శనివారం మార్కెట్ యార్డుకు తరలివచ్చి ఎమ్మెల్యేకు విన్నవించుకుంటూ సారు మాకు జీతాలు ఇప్పించండి 8 నెలల నుంచి జీతాలు రాక దసరా పండుగ ఎలా జరుపుకోవాలి అంటూ వేడుకున్నారు. ఎమ్మెల్యే వెంటనే స్పందిస్తూ పంచాయతీ ఉన్నతాధికారులకు ఫోన్ ద్వారా మాట్లాడారు. పంచాయతీ కార్మికుల జీతాల గురించి అడిగి తెలుసుకున్నారు. వీరి జీతాల సంగతి ఏమిటని ప్రశ్నించారు. ఒకటి రెండు రోజుల్లో జీతాలు వస్తాయని పై అధికారి ఎమ్మెల్యేకు తెలిపినప్పటికీ దసరా కంటే ముందుగా జీతాలు చెల్లించాలని తెలిపారు. అభివృద్ధి పనులకు నిధులు కేటాయిం చకుండా ముందుగా కార్మికుల జీతాలు అందించండి అంటూ ఆదేశాలు జారీ చేశారు. పై అధికారులతో మాట్లాడి జీతాలు అందించడానికి చర్యలు చేపట్టిన ఎమ్మెల్యేకు పారిశుధ్య కార్మికులు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు.

ఎమ్మెల్యేను కలిసిన మున్సిపల్ చైర్మన్, కౌన్సిలర్లు



ఎమ్మెల్యేను సన్మానించిన మున్సిపల్ చైర్మన్, కౌన్సిలర్లు

నవతెలంగాణ-ఎల్లారెడ్డి

ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్మోహన్‌రావును హైదరాబాదులోని తన నివాసంలో శనివారం కలిసినట్లు మున్సిపల్ చైర్మన్ పద్మ శ్రీకాంత్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎల్లారెడ్డి మున్సిపల్ వివిధ వార్డుల్లో నెలకొన్న ప్రజా సమస్యల కోసం నిరంతరం పాటుపడతానని, పాలకవర్గం అందరితో కలుపుగోలుగా ఉంటూ ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానన్నారు. అసంపూర్ణంగా ఉన్న పనులను ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లాలని, నిధులు మంజూరు చేయించి అభివృద్ధికి కృషి చేస్తారని తెలిపారు. త్వరలోనే నూతన బస్టాండ్ నిర్మాణ పనులను పూర్తి చేసి అందుబాటులోకి తేవడానికి కృషి చేస్తామన్నారు. దసరా పండుగ సందర్భంగా పేదలకు డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను అర్హులకు కేటాయించడానికి ప్రణాళిక సిద్ధం చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్ నీలకంఠం,కాంగ్రెస్ నాయకులు శ్రీనివాస్, తిరుపతి,పోచయ్య విద్యాసాగర్ తదితరులు పాల్గొన్నారు.

గిరిజనుల సంక్షేమానికి కృషి


సన్మానించిన పలువురు

నవతెలంగాణ-డిచ్‌పల్లి
గిరిజన సంక్షేమం, హక్కుల సాధన కోసం ప్రత్యేక కృషి చేస్తానని ఎల్‌హెచ్‌పిఎస్ వ్యవస్థాపకులు (తెలంగాణ రాష్ట్ర ట్రైకర్, ఫైనాన్షియల్ చైర్మన్) డాక్టర్ బెల్లయ నాయక్ అన్నారు. శనివారం ఎల్‌హెచ్‌పిఎస్ నిజామాబాద్ జిల్లా యూత్ అధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వాల నుంచి గిరిజనులకు అందవలసిన సంక్షేమ పథకాలు, రిజర్వేషన్ తదితర కార్యక్రమాలు, హక్కులు సాధించడానికి కృషి చేస్తానని వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు మోహన్ నాయక్, జిల్లా యువజన అధ్యక్షులు మహిపాల్ నాయక్, శ్రీనివాస్, సుధాకర్, రమేష్, గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

కరాటేలో బ్లాక్ బెల్ట్ సాధించిన ఏర్గట్ల విద్యార్థిని


బ్లాక్ బెల్ట్ అందుకుంటున్న శ్రీనిధి

నవతెలంగాణ-ఏర్గట్ల
మండల కేంద్రానికి చెందిన నూనె శ్రీనిధి బ్లాక్ బెల్ట్ సాధించినట్లు జగిత్యాల జిల్లా చీఫ్ ఇన్‌స్ట్రక్టర్ పసునూరి అవినాష్ తెలిపారు. శనివారం జగిత్యాల జిల్లా మెట్‌పల్లి మండల కేంద్రంలో టెస్ట్ నిర్వహించామని, శ్రీనిధి ఉత్తమ ప్రతిభ కనబర్చి, మెట్‌పల్లి డీఎస్పీ ఉమా మహేశ్వరరావు, సిఐ.రవీంధర్‌రెడ్డి చేతుల మీదుగా బ్లాక్ బెల్ట్‌ను, ప్రశంసాపత్రాన్ని అందుకున్నట్లు తెలిపారు. అంతే కాకుండా మూడు సంవత్సరాలుగా శ్రమించి, ఏర్గట్ల మండలం నుంచి తొలి బ్లాక్ బెల్ట్ విద్యార్థిగా నిలిచిందని పేర్కొన్నారు.

సీఎంసీ వైద్య కళాశాలలో మెడికల్ కళాశాలను ఏర్పాటు చేస్తాం

- పీసీసీ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్



మాట్లాడుతున్న పిసిసి బొమ్మ మహేష్ కుమార్‌గౌడ్

నవతెలంగాణ-డిచ్‌పల్లి
మండలంలోని సుద్దపల్లి శివారులో గల సీఎంసీ ఆస్పత్రిలో ప్రభుత్వపరంగా వైద్య కళాశాల ఏర్పాటు చేసేందుకు ముఖ్యమంత్రితో చర్చిస్తానని సీఎంసీ సంఘం ప్రతినిధులు కావల్సిన ఏర్పాట్లు చేసుకోవాలని పీసీసీ అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ స్పష్టం చేశారు. శనివారం సీఎంసీ కళాశాలలో ఆస్పత్రి వైద్యుల కోసం నిర్మించిన క్వార్టర్‌ను రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ భూపతిరెడ్డితో కలిసి ప్రారంభించి మాట్లాడారు. జిల్లా కేంద్రంలో వైద్య కళాశాల ఉన్న విధంగానే ప్రభుత్వపరంగా సిఎస్ఐ ఆస్పత్రిలో కూడా ప్రభుత్వ వైద్య కళాశాల ఏర్పాటు చేసేలా తప్పకుండా చేస్తామని క్రిస్టియన్ మిషన్ సంస్థ (సిఎస్ఐ) సామాజిక కార్యక్రమాల్లో, సేవా కార్యక్రమాల్లో ముందుంటారని, ముఖ్యమంత్రి కూడా విద్య, వైద్య రంగాల అభివృద్ధి కోసం ప్రత్యేక చొరవ చూపుతున్నారన్నారు. నయా పైసా ఖర్చు లేకుండా వైద్య కళాశాల ఏర్పాటు చేసేందుకు తన వంతు సహకారాన్ని అందజేసేందుకు ప్రతి కుటుంబంలో చదువుకునే వారు ఉంటేనే వారి జీవితంలో వెలుగులు నిండుతాయని, చదువుల ద్వారానే ఉజ్వల భవిష్యత్తు ఉంటుందన్నారు. 2025లో డిచ్‌పల్లిలో ప్రభుత్వ వైద్య కళాశాల ఏర్పాటు చేసేందుకు చొరవ చూపుతానన్నారు. ఇంజనీరింగ్, నర్సింగ్ కళాశాలల ఏర్పాటు చేసేలా ప్రభుత్వం దృష్టికి తీసుకువస్తానని, నిజాయితీగా నిస్వార్థంగా సేవలు చేయడం సిఎస్ఐ సంస్థకు పెట్టింది పేరన్నారు. వైద్యసేవలు సిఎస్ఐ కలాశాలలో బ్రిటిష్ కాలం నుంచే కొనసాగుతున్నాయన్నారు. తాను 27 సంవత్సరాల వయస్సులోనే డిచ్‌పల్లి ఎమ్మెల్యేగా పోటీ చేశానన్నారు. రాముని పేరుతో రాజకీయాలు చేయడం సరికాదని, ప్రతి తల్లిదండ్రులు పిల్లల భవిష్యత్తుపై ఆలోచించాలని, సర్వమత ప్రార్థనలు చేయడం తనకు ముందు నుంచే అలవాటుగా మారిందని, 1933లోనే తాను కరాటే బ్లాక్‌బెల్ట్ అని పేర్కొన్నారు. సిఎస్ఐ కళాశాలలో ఉన్న స్టేడియంను క్రీడల కోసం బాగు చేయించాలని నిర్వాహకులకు సూచించారు. నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ భూపతిరెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వపరంగా డిచ్పల్లిలో మెడికల్ కళాశాల ఏర్పాటు చేసేందుకు శక్తి వంచన లేకుండా కృషి చేస్తామని, మెడికల్ కళాశాల ద్వారా ఈ ప్రాంత ప్రజలకు, విద్యార్థులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందన్నారు. సీఎంసీ ఆస్పత్రి ఆవరణలో వైద్యుల కోసం క్వార్టర్స్ నిర్మించడం అభినందనీయమన్నారు. వైద్య కళాశాల ఏర్పాటు ద్వారా తక్కువ ఖర్చుతో గ్రామీణ ప్రజానీకానికి వైద్య సేవలందుతాయన్నారు. కార్యక్రమంలో ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్‌బిన్ హందాన్, మార్కెట్ కమిటీ చైర్మన్ ముప్ప గంగారెడ్డి, ఆస్పత్రి అడ్మినిస్ట్రేటర్ విమల్ సుకుమార్, బిషప్ రుబేన్, కాంగ్రెస్ పార్టీ ప్రతినిధులు నరాల రత్నాకర్, మానాల మోహన్‌రెడ్డి, అమృతాపూర్ గంగాధర్, మాజీ కో ఆప్షన్ సభ్యులు శ్యాంసన్, వాసుబాబు, ధర్మాగౌడ్, సాయరెడ్డి, దేవకరుణ, కేశవేణు తదితరులున్నారు.

ఆకస్మిక తనిఖీ చేసిన మున్సిపల్ డిప్యూటీ కమిషనర్ రాజేంద్రకుమార్


మాట్లాడుతున్న మున్సిపల్ డిప్యూటీ కమిషనర్

నవతెలంగాణ-మాక్లూర్
మండలంలోని మాణిక్ బండారు గ్రామంలో గల గ్రామపంచాయతీ మున్సిపల్ డిప్యూటీ కమిషనర్ రాజేంద్ర కుమార్ ఆకస్మికంగా శనివారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ప్రజల సమస్యలను స్థానిక నాయకుల ద్వారా తెలుసుకున్నారు. ఆయనతో రెండవ డివిజన్ కార్పొరేటర్ రాయసింగ్ మాట్లాడుతూ డ్రైనేజీ సమస్యలు, నీటి సమస్య చాలా ఉందని, మిషన్ భగీరథ నీళ్ల రావడం లేదని, దోమల మందు డ్రైనేజీలలో లేకపోవడంతో దోమల ద్వారా ప్రజలకు విషజ్వరాలు, డెంగ్యూ జ్వరాల పాలవుతున్నారని స్థానికంగా ఉన్న సమస్యలను ఆయన దృష్టికి తీసుక వెళ్ళారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది పాల్గొన్నారు.

యాదవులు అన్ని రంగాల్లో రాణించాలి


మాట్లాడుతున్న యాదవ సంఘం సభ్యులు

నవతెలంగాణ-ముప్కాల్
బాల్కొండ నియోజకవర్గ యాదవ సంఘం విస్తృత స్థాయి సమావేశం శనివారం ముప్కాల్ మండల కేంద్రంలోని మణికంఠ గార్డెన్‌లో నిర్వహించినట్లు ముప్కాల్ యాదవ సంఘం మండల అధ్యక్షులు ఏట్టెం మహేష్ యాదవ్ తెలిపారు. ఈ విస్తృత స్థాయి సమావేశానికి ముఖ్య అతిథిగా వేణుగోపాల్ యాదవ్ హాజరై ప్రసంగించారు. యాదవులు అన్ని రంగాల్లో ముందుకు వెళ్లాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో జిల్లా యాదవ సంఘం కోశాధికారి కట్ట మహేష్ యాదవ్, సాగర్ యాదవ్, డాక్టర్ రమేష్ యాదవ్, ఆర్మూర్ నియోజకవర్గ స్థాయి ఇంఛార్జి రాజమల్లు యాదవ్, శ్యామ్ యాదవ్, గంగాధర్ యాదవ్, ధనుష్ యాదవ్, జగదీష్ యాదవ్, నడ్పీ చిన్న రాజన్న యాదవ్, కట్ట గోపి యాదవ్, సాయన్న యాదవ్, మహేష్ యాదవ్, సతీష్ యాదవ్‌తో పాటు బాల్కొండ నియోజకవర్గ స్థాయి యాదవ సంఘం పెద్దలు తదితరులు పాల్గొన్నారు.


మాదిగలను మోసం చేసిన సీఎం

- ఎంఆర్‌పిఎస్ జిల్లా అధ్యక్షులు కనక ప్రమోద్


మాట్లాడుతున్న ఎంఆర్‌పిఎస్ జిల్లా అధ్యక్షులు కనక ప్రమోద్

నవతెలంగాణ-ఆర్మూర్(వేల్పూర్)
మాట తప్పి మాదిగలను మోసం చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో తాడోపేడో తెల్చుకుంటామని, వర్గీకరణ అమలు చేసిన తర్వాతే ఉద్యోగాలు భర్తీ చేస్తామని చెప్పి డీఎస్సీ ఫలితాలు విడుదల చెయ్యడం అన్యాయమని ఎంఆర్‌పిఎస్ జిల్లా అధ్యక్షులు కనక ప్రమోద్ మాదిగ అన్నారు. శనివారం వేల్పూర్ మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ త్వరగా ఎస్సీ వర్గీకరణ అమలులోకి తేవాలని గ్రూపు 1, 2లతో పాటు మిగతా ఉద్యోగాలు భర్తీ చేస్తానని ముఖ్యమంత్రి ప్రకటించిన వాటిలో మాదిగలకు అన్యాయం చేయాలని చూస్తున్నారని అన్నారు. కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి మంద ప్రభాకర్ మాదిగ, ప్రధాన కార్యదర్శి నాగం రాజేష్ మాదిగ, నాయకులు బోయిది బాలకిషన్, జిల్లా నాయకులు బక్కోల ప్రశాంత్ మాదిగ, దుమాల బాబూరావు, మండల నాయకులు సాట్లపల్లి రఘు మాదిగ, నల్లూరి చందు మాదిగ, కత్తి రాజు మాదిగ తదితరులు పాల్గొన్నారు.

ఉపాధిహామీ సామాజిక తనిఖీ


చేపట్టిన పనుల కొలతలు తీస్తున్న అధికారులు

నవతెలంగాణ-మోపాల్
మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధిహామీ చట్టంలో భాగంగా మండలంలో సామాజిక తనిఖీ చేసారు. 2023-24 సంబంధిం చిన ఉపాధి హామీలో జరిగిన పనులను గత పది రోజుల నుంచి పరిశీలించారు. కార్యక్రమంలో సామాజిక తనిఖీ బందం సభ్యులు ఏస్ఆర్పి పాండురంగ, డిఆర్పి వెంకటేష్, ప్రభులాల్, ఉపాధి హామీ సిబ్బంది సరిత, సాగర్, సుభాష్, పాల్గొన్నారు.

నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారం

నవతెలంగాణ-ఆర్మూర్
పట్టణంలోని దేవాంగ సంఘం నూతన కార్యవర్గం సభ్యులు ప్రమాణ స్వీకారం శనివారం చేశారు. అధ్యక్షునిగా కొంగి రాము, కార్యవర్గ సభ్యులతో ప్రమాణస్వీకర మహోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వినయ్‌కుమార్‌రెడ్డి హాజరయ్యారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ వన్నెల్ దేవి లావణ్య అయ్యప్ప శ్రీనివాస్, పండిత్ పవన్, కౌన్సిలర్ చాలా ప్రసాద్, శ్యామ్‌గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

నూతన చట్టాలపై పోలీసులకు అవగాహన అవసరం

- అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ జి.రామకృష్ణ, అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ శ్రీనివాస్ ఖాందేష్


మాట్లాడుతున్న అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్, అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్

నవతెలంగాణ-ఆర్మూర్/కంఠేశ్వర్
నూతన చట్టాలపై పోలీసులకు అవగాహన అవసరమని అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ జి.రామకృష్ణ, అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ శ్రీనివాస్ ఖాందేష్ తెలిపారు. పట్టణ కోర్ట్ సముదాయంలో శనివారం నూతన చట్టాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. భారతీయ న్యాయ సంహిత, భారతీయ నాగరిక సురక్ష సంహిత, భారతీయ సాక్ష్య అధినియం 2023పై పోలీస్ అధికారులకు అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. ఈ సందర్భంగా ఏసీపీ వెంకటేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ.. పోలీసులు ఇన్వెస్టిగేషన్ కేసుల దర్యాప్తులో చేసే లోపాలను సవరించు కోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రూరల్ సీఐ శ్రీధర్ రెడ్డి, భీంగల్ సీఐ నవీన్ కుమార్, పోలీస్ స్టేషన్‌ల ఎస్ఐలు రాము, అనిల్, నరేష్, గంగాధర్, కోర్ట్ లైజెన్ అధికారి యాదగిరి, ఎక్సైజ్, కోర్ట్ డ్యూటీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

భారతీయ చట్టాలపై సలహాలు..

కంఠేశ్వర్ : తెలంగాణ రాష్ట్ర డైరెక్టర్ ఆఫ్ ప్రాసిక్యూషన్ జి.వైజయంతి ఆదేశాల మేరకు శనివారం డిప్యూటీ డైరెక్టర్ ఆఫ్ ప్రాసిక్యూషన్ పి.లక్ష్మీనర్సయ్య అధ్యక్షతన నిజామాబాద్ డివిజన్ పోలీస్ అధికారులకు సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో భారతీయ న్యాయ సన్నిహిత-2023, భారతీయ సాక్ష అధినయం-2023, భారతీయ నాగరిక సురక్ష సన్నిహిత -2023 చట్టాలపై పబ్లిక్ ప్రాసిక్యూటర్లు మహ్మద్ రహీముద్దిన్, భూసారపు రాజేష్ గౌడ్ క్లుప్తంగా పోలీస్ అధికారులకు ఇతర డిపార్ట్మెంట్ వారికి వివరించారు. ప్రతి పోలీస్ అధికారులు తన విధులను శ్రద్ధతో నిర్వహించి, నూతన చట్టాలను అవలంబించి నేరస్తులకు శిక్షపడేటట్లు కృషి చేయాలని డిప్యూటి డైరెక్టర్ పి.లక్ష్మీ నర్సయ్య తెలపారు. ఈ సమావేశంలో పబ్లిక్ ప్రాసిక్యూటర్లు రాజారెడ్డి, బంటు వసంత్, నిజామాబాద్, డివిజనల్ పోలీస్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్లు, సబ్ ఇన్‌స్పెక్టర్లు, అటవీశాఖ, ఆబ్కారీశాఖ అధికారులు పాల్గొనారు. ఈ సమావేశంలో అధ్యక్షత వహించిన డిప్యూటీ డైరెక్టర్ ఆఫ్ ప్రాసిక్యూషన్ పి.లక్ష్మీనర్సయ్య ఇక నుంచి ప్రతి కేసులు నూతన చట్టాల ప్రకారం చార్జీషీట్ చేయవలసి ఉంటుందని తెలిపారు.

మిత్రునికి ఆర్థిక సహాయం


ఆర్థిక సహాయం చేస్తున్న పలువురు

నవతెలంగాణ-పోతంగల్
మండల కేంద్రానికి చెందిన దువ్వా సురేష్ అనే వ్యక్తి పేగు ఇన్ఫెక్షన్‌తో సర్జరీ నిమిత్తం ఆస్పత్రిలో చేరాడు. అతనిది పేద కుటుంబం కావడంతో ఆ విషయం తెలుసుకున్న మిత్రుడు సితలే రమేష్ సోషల్ మీడియాలో వాట్సప్ స్టేటస్ పెట్టడంతో అందుకు మిత్రబృందం, మానవతావాదులు స్పందించి రూ.45,100 పోగుచేసి ఆ నగదును బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు.

'దసరా తర్వాత డిగ్రీ కళాశాలల నిరవధిక బంద్ పాటిస్తాం'

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ
దసరా తర్వాత డిగ్రీ కళాశాలలను నిరవధికంగా బంద్ చేయడానికి నిర్ణయించామని ప్రైవేటు డిగ్రీ కళాశాల సంఘం అధ్యక్షులు అంబాజీ హరిప్రసాద్, ప్రధాన కార్యదర్శి సంజీవరెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గత రెండు సంవత్సరాలుగా రాష్ట్ర ప్రభుత్వం నుంచి ఫీజు రియింబర్స్‌మెంట్ బకాయిలు విడుదల కాకపోవడం, ప్రస్తుత ప్రజా ప్రభుత్వంలో కూడా ఉన్నత విద్యను పూర్తిగా నిర్లక్ష్యానికి గురికావడంతో ఫీజు బకాయిలు గురించి ఎన్నిసార్లు రాష్ట్ర మంత్రులు, అధికారుల చుట్టూ తిరిగినా, ముఖ్యమంత్రిని ఎన్నిసార్లు కలుద్దామని ప్రయత్నించిన కనీసం సమయం ఇవ్వకపోవడం, డిగ్రీ విద్యాసంస్థల సమస్యలు కనీసం వినే ప్రయత్నం కూడా చేయకపోవడంతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు పేర్కొన్నారు. ఫీజు బకాయిలపై ముఖ్యమంత్రి నుంచి స్పష్టమైన హామీ వచ్చేవరకు తెలంగాణ యూనివర్సిటీ పరిధిలోని అన్ని ప్రైవేటు డిగ్రీ కళాశాలలు దసరా సెలవులు పూర్తయిన తర్వాత డిగ్రీ కళాశాలలో రాష్ట్ర అసోసియేషన్ నిర్ణయం మేరకు దసరాలోపు ఫీజు బకాయిలు చెల్లించకుంటే కళాశాలలు తెరవకూడదని నిర్ణయించామని తెలిపారు. ఈ విషయమే యూనివర్సిటీ అధికారులకు కూడా తెలిపామని పేర్కొన్నారు.

టమాట కిలో రూ.100

- ఎల్లి కిలో రూ.300
- కొనాలంటే భయపడుతున్న ప్రజలు



నవతెలంగాణ-జక్రాన్‌పల్లి
మండల కేంద్రంలో శనివారం వారసంతలో టమాట ధర ఏకంగా కొండనెక్కి కూర్చుంది. శనివారం టమాట కిలో రూ.100 పలికింది. దీంతో టమాట కొనుగోలు చేయడానికి ప్రజలు వెనుకడుగు వేస్తున్నారు. గత వారం పరిశీలిస్తే కిలో టమాట రూ.50 మాత్రమే ఉంటే వారం తిరిగేసరికి కిలో వంద రూపాయలు పెరగడంతో ప్రజలు టమాట కొనాలంటేనే భయాందోళన చెందుతున్నారు.
ఇటీవల భారీ వర్షాలు కురవడంతో టమాటా చెట్లు మురిగిపోవడంతో పంట తక్కువగా వస్తుండటంతో ఇతర రాష్ట్రాల నుంచి వ్యాపారులు టమాటాలు దిగుబడి చేసుకుని ఇష్టరాజ్యంగా అమ్ముతున్నారు. వ్యాపారులను టమాటా ధర గురించి వివరణ కోరగా టమాట ఎక్కువ లేనందున రూ.100 అమ్ముతున్నామని వచ్చే వారం 100 నుంచి 150 రూపాయలకు అమ్మవలసి వస్తుందేమోనని అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. ప్రభుత్వం స్పందించి కూరగాయల ధరలు తగ్గించి ప్రజలకు అందించాలని కోరుతున్నారు.

ఎల్లిగడ్డ కిలో రూ.300..
మండల కేంద్రంలోని వారసంతలో ఎల్లిగడ్డ కిలో రూ.300 ధర పలికింది. దీంతో మహిళలు దానిని కొనుగోలు చేయడానికి వెనుకంజ వేశారు. గతంలో 200 పైగా ఉండగా శనివారం కిలో ఎల్లి రూ.300 నుంచి 320 వరకు ధర పెంచేయడంతో కొనుగోలు చేయడానికి మహిళలు చాలా ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఎల్లిగడ్డ అందుబాటులో లేకపోవడంతో ఇతర రాష్ట్రాల నుంచి కొనుగోలు చేయవలసి వస్తుందని వ్యాపారులు అంటున్నారు.

వెల్మల్ గౌడ సంఘం నూతన కమిటీ ఎన్నిక

నవతెలంగాణ-ఆర్మూర్
నియోజకవర్గంలోని వెల్మల్ గౌడ సంఘం నూతన కమిటీని శనివారం ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా రమేష్ గౌడ్, ఉపాధ్యక్షులుగా కోట జాన్, క్యాషియర్‌గా నవీన్‌గౌడ్, సలహాదారులుగా శ్రీనివాస్‌గౌడ్ ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా పలువురు వారికి శుభాకాంక్షలు తెలిపారు.

ఘనంగా జి.వెంకటస్వామి జయంతి


జ్యోతి ప్రజ్వలన చేస్తున్న కలెక్టర్

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ/ నవీపేట్
కేంద్ర మాజీ మంత్రి గడ్డం వెంకటస్వామి జయంతి వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం సమావేశ మందిరంలో జ్యోతి ప్రజ్వలన చేసి అధికారికంగా జయంతి ఉత్సవాలు చేపట్టారు. కలెక్టర్ రాజీవ్‌గాంధీ హనుమంతు, అదనపు కలెక్టర్లు అంకిత్, కిరణ్ కుమార్, ట్రైనీ కలెక్టర్ సంకేత్ కుమార్, బోధన్ సబ్ కలెక్టర్ వికాస్ మహతో, ఆర్మూర్ ఆర్డీఓ రాజాగౌడ్, జిల్లా యువజన, క్రీడల శాఖ అధికారి ముత్తెన్న, కలెక్టరేట్ ఏ.ఓ ప్రశాంత్, పర్యవేక్షకుడు పవన్ తదితరులు వెంకటస్వామి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. సుదీర్ఘ కాలం పాటు కేంద్ర మంత్రిగా, పార్లమెంటు సభ్యునిగా ప్రాతినిధ్యం వహించిన వెంకటస్వామి దళిత, బడుగు, బలహీన, అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం విశేషంగా కృషి చేశారని ఈ సందర్భంగా వక్తలు కొనియాడారు. జయంతి వేడుకల్లో వివిధ శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

నవీపేట్ : మాజీ ఎంపీ గడ్డం వెంకటస్వామి జయంతి సందర్భంగా తహసిల్దార్ కార్యాలయంలో ఎమ్మార్వో వెంకటరమణ శనివారం ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎంపీగా వెంకటస్వామి చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎమ్మార్వో తెలంగ్ రావు, ఆర్ఐ నరేష్, కార్యాలయ సిబ్బంది నర్సయ్య, రాజేశ్వర్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

దేవి మండపాల్లో కొనసాగుతున్న ప్రత్యేక పూజలు


పూజలు నిర్వహిస్తున్న భక్తులు

నవతెలంగాణ-ఎడపల్లి
మండలంలోని మంగల్‌పహాడ్, కుర్నపల్లి, తానాకాలన్, జానకంపేట్, పోచారం, అంబం (వై) దేవీ శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా మండపాలలో కుంకుమార్చన నిర్వహిస్తున్నారు. శనివారానికి మూడో రోజుకు చేరుకున్నాయి. అలాగే బాలా త్రిపుర సుందరి దేవి ఆలయంలో చిన్నారులు యువకులు మహిళ భక్తులు పూజలు నిర్వహించారు.

ఆక్స్‌ఫర్డ్ పాఠశాలలో ప్రపంచ ఉపాధ్యాయ దినోత్సవం



నవతెలంగాణ-ఆర్మూర్
పట్టణ శివారులోని గాంధీనగర్‌లో గల ఆక్స్‌ఫర్డ్ పాఠశాలలో ప్రపంచ ఉపాధ్యాయ దినోత్సవాన్ని శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆక్స్‌ఫర్డ్ పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయులు రమేష్, నాగరాజు, స్వపన్, సౌమ్య, నిఖిల, శిరీష, లిఖిత, గంగామణి, డి.కె.పద్మను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పాఠశాల పాలనాధికారిణి పద్మ మాట్లాడుతూ సమాజాన్ని సరైన మార్గంలో నడిపించేది గురువులేనని అన్నారు. ఉపాధ్యాయుల సేవలు వెలకట్టలేనివని వారికి ఎల్లప్పుడూ అందరం సర్వదా కృతజ్ఞులుగా ఉండాలని ఆమె అన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయని ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

ఆర్థిక సహాయం అందజేత


ఆర్థికసాయం అందజేస్తున్న పలువురు

నవతెలంగాణ-బాల్కొండ

మండల పరిధిలోని బోదేపల్లి గ్రామానికి చెందిన బర్రెల కాపరి ఎట్టెం మల్లయ్య ఇటీవల ప్రమాదవశాత్తు చెరువులో పడి మృతి చెందాడు. ఈ విషయాన్ని తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌ఛార్జి ముత్యాల సునీల్‌కుమార్ మృతుని కుటుంబ అవసరాల నిమిత్తం రూ.5000 ఆర్థిక సహాయం అందజేశారు.

అధికారులకు ఐడీ కార్డులు పంపిణీ


ఐడీ కార్డులు పంపిణీ చేస్తున్న దృశ్యం

నవతెలంగాణ-ఆర్మూర్

పట్టణ మున్సిపల్ కార్యాలయంలో చైర్‌పర్సన్ లావణ్య అయ్యప్ప శ్రీనివాస్, కమిషనర్ రాజు అధికారులకు ఐడీ కార్డులను శనివారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. అధికారులు, సిబ్బంది తప్పనిసరిగా యూనిఫామ్, ఐడి కార్డులు మెయింటైన్ చేయాలని లేనిపక్షంలో చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కార్యక్రమంలో సానిటరీ ఇన్‌స్పెక్టర్ గజానంద్, లింబాద్రిగౌడ్, ఉదయశ్రీ, తదితరులు పాల్గొన్నారు.


చనిపోయిన వ్యక్తుల పేరున పెన్షన్

- డబ్బులు కాజేస్తున్న పంచాయతీ కార్యదర్శి, బీపీఎం
- ఆలస్యంగా వెలుగుజూసిన వైనం

నవతెలంగాణ-ధర్పల్లి

ప్రభుత్వం అందించే పెన్షన్‌లో భారీగా గోల్మాల్ జరుగుతోంది. ఈ తతంగం మండలంలోని అన్ని గ్రామాల్లో కొనసాగుతున్నట్టు స్పష్టమవుతోంది. దీనంతటికి కారణం ఆయా గ్రామాల్లోని బిపిఎంలే కారణమని తెలుస్తోంది. వారికి కావలసిన బంధుప్రీతితో పాటు తెలిసిన వారి ఇండ్లలోకి వెళ్లి రాత్రుల్లో 10 వరకు పెన్షన్లు పంపిణీ చేస్తూ ప్రతి ఒక్కరి నుంచి కొంత డబ్బు సేకరిస్తున్నట్లు సమాచారం. వారికి గిట్టనివారెవరైనా ఉంటే 'డబ్బులు అయిపోయాయి. రేపు పోస్టాఫీసుకు వచ్చి తీసుకోండి' అని బుకాయిస్తున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇందులో భాగంగానే కొందరు వృద్ధులకు (బయోమెట్రిక్) చేతి వేలి ముద్రలు రానివారికి ఆయా గ్రామ పంచాయతీ కార్యదర్శుల వేలిముద్రలతో లబ్దిదారులైన వృద్ధులకు అందించేందుకు ప్రభుత్వం అవకాశం కల్పించింది. దాంతో ఆయా పంచాయతీ కార్యాలయాలకు పెన్షన్ వచ్చిన రోజుల్లో వృద్ధులు, పంచాయతీ కార్యాలయం ముందు తమకు వచ్చే పెన్షన్ డబ్బుల కొరకు పడిగాపులు గాయవలసి వస్తుంది. దీన్ని ఆసరాగా తీసుకున్న కొందరు బిపిఎం, పంచాయతీ కార్యదర్శులు కుమ్మక్కై వారి ఇష్టారాజ్యాన్ని ప్రదర్శిస్తున్నారు.

నిరక్షరాస్యులైన వృద్ధులు, అసలే కొందరికి ఆరోగ్యం సహకరించ ఇబ్బందులు ఎదుర్కొంటూ పడిగాపులు కాస్తూ ఉంటారు. కార్యదర్శి, బిపిఎం వచ్చిన కొద్దిసమయంలోనే వేలిముద్రలు రాని వృద్ధుల పేర్లు కొట్టి సంబంధిత వృద్ధుని పేరున సదరు కార్యదర్శి వేలిముద్రలు తీసుకుంటూ, అందరి వేలుముద్రలు తీసుకున్నాక తీరికతో బిపిఎం అక్కడున్న వృద్ధులకు రూ.2016కు బదులు అక్కడున్న వ్యక్తులను బట్టి కొంత డబ్బు తగ్గించి ఇస్తున్నట్లు తెలిసింది. మరికొన్ని సందర్భాల్లో ఆయా గ్రామాల్లోని కొందరు పెన్షన్ వచ్చే వృద్ధులు చనిపోయిన వారి పేర్లపై పెన్షన్ డబ్బులు తీసుకుంటూ, కార్యదర్శి బిపిఎంలు పంచుకున్నట్లు తెలిసింది. ఇలాంటి ఓ ఘటన మండలంలోని సీతాయిపేట్, ధర్పల్లి గ్రామాల్లో వెలుగులోకి వచ్చింది. గ్రామాల్లో ఎవరైనా మృతిచెందితే వారి మరణ ధ్రువపత్రము వారి కుటుంబ సభ్యులు దరఖాస్తు చేసుకోగా.. ధ్రువపత్రము ఇచ్చేది గ్రామా కార్యదర్శియే అయినందున గ్రామా కార్యదర్శి, బిపిఎంలు మృతుని పేరున ప్రతి నెల వచ్చే పెన్షన్‌ను కాజేస్తున్నారు. మండలంలోని సితాయిపేట గ్రామానికి చెందిన సించ రాజన్న అనే వ్యక్తి 25.12.2023న మృతిచెందగా తన పేరున కుటుంబ సభ్యులకు ఎలాంటి సమాచారం లేకుండా.. స్థానిక పంచాయతీ కార్యదర్శి, బిపిఎం ఇద్దరు కలిసి 8 నెలల పెన్షన్ డబ్బులను కాజేశారు. ఈ ఘటనతో తనకేం తెలియదని బుకాయించిన సదరు బిపిఎం ఉన్నత అధికారులకు ఫిర్యాదు చేస్తామని తెలుపగా.. మరుసటి రోజు వీరు తీసుకున్న 8 నెలల పెన్షన్ డబ్బులు రూ.16,128 ఉండగా, 20 వేల రూపాయలు ప్రభుత్వానికి కట్టినట్లు తెలిసింది. ఇదిలా ఉండగా మండల కేంద్రంలోని మరొక వ్యక్తి మృతి చెంది నాలుగు నెలలు అవుతున్నప్పటికీ అతని పేరున నాలుగు నెలల పెన్షన్ డ్రా అయినట్లు వెలుగులోకి వచ్చింది. విషయం బయటకు పొక్కడంతో సదరు కార్యదర్శి తీసుకున్న నాలుగు నెలల పెన్షన్ డబ్బులు ప్రభుత్వానికి తిరిగి చెల్లించినట్లు తెలిసింది. ఇలా సుమారు అన్ని గ్రామాల్లో ప్రయివేటు వ్యక్తులతోపాటు, పంచాయతీ కార్యదర్శుల చేతివాటం జరుగుతున్నట్లు గ్రహించిన ఎంపిడివో బాలకృష్ణ తరచూ ఆయా గ్రామాల్లో ఆకస్మిక తనిఖీలు చేపట్టుతున్నప్పటికీ వీరి తీరు మారడం లేదు. ఇలాంటి వారిపై ఉన్నత అధికారులు విచారణ చేసి సస్పెండ్ చెయ్యాలని ఆయా గ్రామాల ప్రజలు కోరుతున్నారు.



మృతుని పోస్టాఫీస్ పాస్‌బుక్


మృతుడి మరణ ధ్రువపత్రము


ధర్పల్లి పోస్టాఫీస్

ప్రమాదవశాత్తు కాలువలో పడి ఒకరి మృతి


పల్లె పద్మారావు (ఫైల్)

నవతెలంగాణ-నాగిరెడ్డిపేట్

నాగిరెడ్డిపేట్ మండలం లోని పోచారం ప్రధాన కాలువలో ప్రమాదవశాత్తుపడి వ్యక్తి మృతి చెందినట్లు ఏఎస్ఐ ఉమేష్ తెలిపారు. ఘటనకు సంబంధించి వివరాలు ఇలా ఉన్నాయి.. నాగిరెడ్డిపేట్ మండలంలోని తాండూర్ గ్రామానికి చెందిన పల్లె పద్మారావు గత పది రోజుల నుండి కనిపించడం లేదు. 25వ తేదీన భార్య నీలమ్మ ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు కొనసాగుతోంది. శనివారం ఉదయం తాండూర్ శివారులో కల్వర్టు వద్ద గల మెట్ల వద్ద పద్మారావు చెప్పులు కనిపించడంతో నీలమ్మ జాలరుల సహాయంతో కాలువలో వెతికించగా తాండూర్ మీదుగా ప్రవహించే పోచారం ప్రధాన కాలువలో పద్మారావు మృతదేహం కనిపించడంతో వెంటనే పోలీసులకు ఫిర్యాదు చేశారు.

సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు పంచినామ నిర్వహించి ప్రమాదవశాత్తు కాలువలో పడి మృతి చెందినట్లు పేర్కొన్నారు. సంఘటనకు సంబంధించి కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఏ ఎస్ ఐ ఉమేష్ తెలిపారు మతుడికి భార్య నీలమ్మ , శిరీష, శిల్పా ఇద్దరు కూతుర్లు ఉన్నారు.

సమస్యలకు నిలయంగా జీజీహెచ్

- అధికారులు సమస్యలు పరిష్కరించాలి
- ఆటో యూనియన్ అధ్యక్షులు కటారి రాములు డిమాండ్



నవతెలంగాణ-కంఠేశ్వర్

నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి సమస్యలకు నిలయంగా ఉందని అధికారులు పట్టించుకోవాలని ఆటో యూనియన్ అధ్యక్షులు కటారి రాములు డిమాండ్ చేశారు. శనివారం ఆటో యూనియన్ కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రజలకు జిజిహెచ్ ప్రభుత్వ ఆసుపత్రి అంటేనే భయమేస్తుందని అన్నారు. ప్రభుత్వ ఆసుపత్రిలో ఒకపక్క వైరల్ ఫీవర్స్ పెరుగుతున్న పేషెంట్‌లు వాడే మెడిసిన్స్, సిరప్ లాంటివి కూడా అందించకపోవడం బాధాకరమని అన్నారు. అదేవిధంగా పేషెంట్లకు సరిపడా వైద్యులు, వర్కర్స్ కూడా లేకపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆయన ఆరోపించారు. అదేవిధంగా వైరల్ ఫీవర్ వచ్చినా వారిని రెండు రోజులలో జ్వరం తగ్గకున్న డిశ్చార్జ్ చేయడం దారుణమని అన్నారు. వెంటనే బెడ్స్‌ను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. వెంటనే జిజిహెచ్ సూపరింటెండెంట్ కలగజేసుకొని అన్ని వసతులు కల్పించేటట్టుగా కృషి చేయాలని ఆయన అన్నారు. లేకపోతే సమస్యలు పరిష్కారం కోసం ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు.

తెలంగాణ అస్థిత్వం.. బతుకమ్మ

- పలుచోట్ల ఘనంగా బతుకమ్మ సంబరాలు

నవతెలంగాణ-విలేకరుల బృందం

నిజామాబాద్ సిటీ : తెలంగాణ అస్తిత్వం అంటేనే బతుకమ్మ అని, బతుకమ్మ పండుగ తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలను ప్రపంచానికి చాటి చెబుతుందని నిజామాబాద్ ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ బుద్ధిరాజ్ అన్నారు. శనివారం నిజామాబాద్ ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో ప్రిన్సిపాల్ బుద్ధిరాజ్ ఆధ్వర్యంలో బతుకమ్మ సంబరాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర పండుగ బతుకమ్మ సంబరాలను కళాశాల సెలవులకు ముందు రోజు నిర్వహించడం గర్వకారణమని అన్నారు. కళాశాలలో మొదటి సారిగా బతుకమ్మ, ముగ్గుల పోటీ, మెహందీ పోటీలను నిర్వహించడం పట్ల విద్యార్థినులు హర్షం వ్యక్తం చేశారు. బతుకమ్మ ప్రాశస్త్యాన్ని, ప్రతిరోజు సంప్రదాయంగా నిర్వహిచే ఎంగిలిపూల బతుకమ్మ నుండి సద్దుల బతుకమ్మ వరకు సంస్కృతి, సంప్రదాయాలను చాటి చెబూతు ప్రభుత్వ బాలికల కళాశాలలో బతుకమ్మ సంబరాలు అంబరాన్ని అంటాయి. కళాశాల బాలికలలో చైతన్యాన్ని నింపే విధంగా ప్రోత్సహించడం పట్ల విద్యార్థినులు హర్షం వ్యక్తం చేశారు. కళాశాలలోని బాలికలు, మహిళా అధ్యాపకులు బతుకమ్మలను పేర్చగా, ప్రిన్సిపాల్ బుద్ధిరాజ్ స్వయంగా బతుకమ్మ పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మతాలకతీతంగా విద్యార్థినులు, అధ్యాపకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. సాయంత్రం వరకు సంబరాలు, ఆటపాటలను నిర్వహించి గాజులపేట్‌లోని రఘునాథలయం సమీపంలోని రఘునాథ్ (బొడ్డెమ్మ) చెరువులో బతుకమ్మను నిమజ్జనం చేశారు. కళాశాలలో నిర్వహించిన రంగోలి, మెహందీ పోటీలలో మొదటి, రెండవ బహుమతులను మలబార్ గోల్డ్ సంస్థ ప్రతినిధులు బహుమతులు అందజేశారు.


నిజామాబాద్ సిటీ : ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో బతుకమ్మ వేడుకలు



ఆర్మూర్ : క్షత్రియ ఇంజనీరింగ్ కళాశాలలో..

స్నేహ సొసైటీలో..

కంఠేశ్వర్ : నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని స్నేహ సొసైటీ ఫర్ రూరల్ రీ కన్‌స్ట్రక్షన్ దివ్యాంగుల పాఠశాలలో స్నేహ ప్రాజెక్టులో పనిచేస్తున్న ఆయా విభాగాల సిబ్బందితో కలిసి బతుకమ్మ పండుగ వేడుకలను ఘనంగా నిర్వహించారు. మహిళా మణులు ఎంతో సంతోషంగా సహజసిద్ధమైన రకరకాల రంగురంగుల పువ్వులతో బతుకమ్మను పేర్చి బతుకమ్మ పండుగను ఘనంగా నిర్వహించారు. బతుకమ్మ పాటలను ఆలపిస్తూ బతుకమ్మ ఆటను ఆడారు. దీంతో పాఠశాలలో పండుగ వాతావరణం నెలకొంది. ఈ సందర్భంగా స్నేహ సొసైటీ దివ్యంగా పాఠశాల నిర్వాహకులు, సిబ్బంది మాట్లాడుతూ.. జిల్లా పాలన యంత్రాంగానికి ప్రజలకు, మహిళలకు బతుకమ్మ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ బతుకమ్మ ఉత్సవాల్లో స్నేహ సొసైటీ కార్యదర్శి సిద్దయ్య, ప్రిన్సిపాల్ జ్యోతి, వైస్ ప్రిన్సిపాల్ రాజేశ్వరి, సుజాత, స్నేహ టార్గెటేడ్ ఇంటర్వెన్షన్ ప్రాజెక్టు మొయిజ్ అహ్మద్, స్నేహ సొసైటీ ప్రాజెక్ట్‌లోని ఆయా విభాగాల్లోని సిబ్బంది పాల్గొన్నారు.

క్షత్రియ ఇంజనీరింగ్ కళాశాలలో..

ఆర్మూర్ : పట్టణంలోని క్షత్రియ ఇంజనీరింగ్ కళాశాలలో బతుకమ్మ ఉత్సవాలను కళాశాల యాజమాన్యం ప్రారంభించింది. ఈ సందర్భంగా అల్జాపూర్ దేవందర్, లక్ష్మి నారాయణ మాట్లాడుతూ తెలంగాణ సంస్కృతికి మూలం బతుకమ్మ పండుగ అన్నారు. అధ్యా పకురాళ్లు, సిబ్బంది, విద్యార్థినులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

శ్రీ భాషితలో..

కమ్మర్‌పల్లి : మండల కేంద్రంలోని జూనియర్ కళాశాలలో బతుకమ్మ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ రాజశేఖర్ మాట్లాడుతూ.. తెలంగాణలో ఆడపడుచులు అద్భుతంగా జరుపుకునే ఉత్సవం ఈ బతుకమ్మ పండుగ అన్నారు. కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, డైరెక్టర్లు, తదితరులు పాల్గొన్నారు.

కేటీఎస్ ఆధ్వర్యంలో..

బాల్కొండ : మండల కేంద్రంలోని కృష్ణవేణి పాఠశాలలో బతుకమ్మ సంబరాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థిని విద్యార్థులు, ఉపాధ్యాయ బృందం బతుకమ్మ పాటలు, దాండియాను నిర్వహించారు. పాఠశాల నుంచి ప్రధాన వీధుల గుండా ఊరేగిస్తూ బాల్కొండ చెరువులో నిమజ్జనం చేశారు. కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ కోటగిరి భాను చెందర్, ఆకుల లక్ష్మణ్, పాఠశాల ప్రిన్సిపాల్ విజయ్ కర్తన్, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.



బాల్కొండ : కేటీఎస్ ఆధ్వర్యంలో..


కమ్మర్‌పల్లి : శ్రీభాషితలో..


కంఠేశ్వర్ : స్నేహ సొసైటీలో..

రేపు పాలస్తీనాకు సంఘీభావం.. ఇజ్రాయిల్‌కు వ్యతిరేకంగా నిరసన

- జయప్రదం చేయండి



మాట్లాడుతున్న నాయకులు

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ

పాలస్తీనాకు సంఘీభావంగా.. ఇజ్రాయిల్‌కు వ్యతిరేకంగా ఈనెల 7న ధర్నాచౌక్‌లో జరిగే నిరసన కార్యక్రమంలో పాల్గొని జయప్రదం చేయాలని నాయకులు అన్నారు. శనివారం సిపిఐ జిల్లా కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ ఇజ్రాయిల్ దేశం పాలస్తీనా దేశంపై గత సంవత్సరకాలంగా చేస్తున్న దాడులను వ్యతిరేకిస్తూ పాలస్తీనాకు సంఘీభావంగా ఇజ్రాయిల్‌కు వ్యతిరేకంగా రాష్ట్ర వ్యాప్తంగా వామపక్షపార్టీల ఆధ్వర్యంలో ఈనెల 7 తేదీన నిరసన కార్యక్రమం చేయాలని పిలుపునిచ్చిందని తెలిపారు. ఈ కార్యక్రమం జయప్రదానికై ఉదయం 11 గంటలకు ధర్నాచౌక్‌లో జరిగే నిరసన కార్యక్రమంలో వామపక్ష పార్టీల నాయకులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాల్సిందిగా కోరారు. ఈ సమావేశంలో సిపిఐ జిల్లా కార్యదర్శి పి.సుధాకర్, సిపిఎం జిల్లా కార్యదర్శి ఏ రమేష్ బాబు, సిపిఐ ఎంఎల్ ప్రజాపంథా జిల్లా నాయకులు శివ కుమార్, సిపిఐ నగర కార్యదర్శి వై.ఓమయ్య పాల్గొన్నారు.

రెడ్‌క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో నేడు ర్యాలీ

నవతెలంగాణ-కంఠేశ్వర్

జిల్లా కేంద్రంలోని రెడ్‌క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహిస్తున్నట్టు రెడ్‌క్రాస్ సొసైటీ చైర్మన్ బుస్స ఆంజనేయులు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. రెడ్‌క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో క్యాన్సర్ డే సందర్భంగా నేడు ఉదయం 7:30 గంటలకు బోర్గాం హైస్కూల్ నుంచి పాత కలెక్టరేట్ వరకు ర్యాలీని నిర్వహిస్తున్నట్టు పేర్కొన్నారు. ఈ ర్యాలీలో ప్రతి ఒక్కరూ పాల్గొనాలని సూచించారు. ఈ ర్యాలీని రెడ్‌క్రాస్ సొసైటీ కార్యవర్గం, స్వచ్ఛంద సంస్థలు, ప్రజలు పాల్గొని విజయవంతం చేయాలని తెలిపారు.

డీజేలు వాడితే కేసులు : సీపీ కల్మేశ్వర్

నవతెలంగాణ-కంఠేశ్వర్

జిల్లా వ్యాప్తంగా ఎక్కడైనా డీజేలు ఏర్పాటు చేస్తే నిర్వాహకులతో పాటు యజమానులపై కేసులు నమోదు చేస్తామని సీపీ కల్మేశ్వర్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. డీజేల శబ్దంతో ఇతరులకు ఇబ్బంది కలగడమే కాకుండా పలువురు నృత్యాలు చేస్తూ గుండెపోటుతో మృతి చెందిన సందర్భాలు ఎన్నో ఉన్నాయని, ఇటీవల జరిగిన గణేశ్ నిమజ్జన ఉత్సవాల్లోనూ మాక్లూర్‌కు చెందిన ఓ యువకుడు గుండెపోటుతో మృతి చెందాడని పేర్కొన్నారు. ఎట్టి పరిస్థితుల్లో డీజేలు ఏర్పాటు చేయరాదని నిర్వాహకులకు సూచించారు.

ఈఎస్ఐ కాంట్రాక్ట్ కార్మికుల పెండింగ్ వేతనాలు ఇప్పించాలి

నవతెలంగాణ-కంఠేశ్వర్

జిల్లా కేంద్రంలో గల ఈఎస్ఐ డిస్పెన్సరీ హాస్పటల్లో పనిచేస్తున్న కాంట్రాక్ట్ హౌస్ కీపింగ్ సెక్యూరిటీ గార్డ్‌ల ఆర్మీలో పెండింగ్ వేతనాలు ఇప్పించాలని ఐఎన్‌టియుసి జిల్లా నాయకులు మల్యాల గోవర్ధన్ తెలిపారు. శనివారం ఆర్అండ్‌బి అతిథి గృహంలో పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్‌గౌడ్‌ని కలిసి వినతి పత్రం అందశారు. హాస్పిటల్లో పనిచేస్తున్న హౌస్ కీపింగ్ సెక్యూరిటీ గార్డ్ ఆఫీస్ సిబ్బందికి ఆరు నెలలుగా వేతనాలు పెండింగ్ ఉండడం వల్ల ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. కాంట్రాక్టర్ జీవో ప్రకారం వేతనాలు చెల్లించడం లేదని ఎమ్మెల్సీ దృష్టికి తీసుకెళ్లారు. జిల్లా కలెక్టర్‌తో మాట్లాడి వేతనాలు అందే విధంగా చూస్తానని మహేష్ కుమార్‌గౌడ్ కార్మికులకు హామీ ఇచ్చారు. కార్యక్రమంలో ఈఎస్ఐ హాస్పిటల్ కాంట్రాక్ట్ హౌస్ కీపింగ్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షురాలు యాదమ్మ కార్యదర్శి శ్రావణ్, నాయకులు సావిత్రి, ముంతాజ్, గండెమ్మ పాల్గొన్నారు.

ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్‌ను కలిసిన ఎస్సీ రిటైర్డ్ నాయకులు


కమిషన్ చైర్మెన్‌ను కలిసిన నాయకులు

నవతెలంగాణ-కంఠేశ్వర్

తెలంగాణ రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ వెంకటయ్య జిల్లా కేంద్రానికి వచ్చిన సందర్భంలో ఎస్సి రిటైర్డ్ నాయకులు పుష్పగుచ్ఛం అందజేసి మర్యాదపూర్వకంగా శనివారం కలిశారు. అదేవిధంగా శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా కేశ్‌పల్లి రవి మాట్లాడుతూ.. అంబేద్కర్ రచించిన రాజ్యాంగంతో ప్రతి ఒక్కరూ నడవాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో బంగారు సాయిలు, సంఘం సభ్యులు, నాయకులు పాల్గొన్నారు.

చేపల పెంపకంపై అవగాహన

నవతెలంగాణ-సదాశివనగర్

మండల కేంద్రంలోని రైతు వేదికలో శనివారం రైతులకు చేపల పెంపకంపై అవగాహన కల్పించినట్టు ఏపీఎం రాజిరెడ్డి తెలిపారు. సబ్సిడీ మీద వస్తున్న ఋణాలపైన, సబ్సిడీ లేని ఋణాలపైన రైతులకు అవగాహన కల్పించారు. చేపల పెంపకంలో వ్యవసాయానికి అనుబంధంగా కనీస లాభాలు ఆర్జించవచ్చని తెలిపారు. సిబిల్ తక్కువగా ఉన్న రైతులకు గ్రామ సంఘం ద్వారా రుణాలు ఇస్తామన్నారు. ఈ కార్యక్రమంలో లీడ్ బ్యాంకు మేనేజర్ రవికాంత్, డిపియం రమేష్ బాబు సిసిలు అబ్బులింగం, నరేందర్, కష్టాంజలి, సౌజన్య రమేష్ వివిధ గ్రామల రైతులు తదితరులు పాల్గొన్నారు.